## పెళ్లి వేడుకలో రచ్చ..

హర్యానాలోని నూహ్ జిల్లాలో జరిగిన ఓ పెళ్లి వేడుకలో దారుణం చోటుచేసుకుంది. స్టేజ్‌పై డ్యాన్స్ చేస్తున్న ఒక కళాకారిణి పట్ల వరుడి బంధువు అసభ్యంగా ప్రవర్తించగా, ఆమె అడ్డుకుంది. దీంతో ఆగ్రహానికి గురైన ఆ వ్యక్తి, ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | గురువారం | 20-11-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:299 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## జైలులో ఉగ్రవాదిని చితకబాదిన ఖైదీలు

- గుజరాత్ లోని సబర్మతి జైలులో ఘటన
- హైదరాబాద్ కు చెందిన ఉగ్రవాది అహ్మద్ కు గాయాలు
- ప్రసాదంలో విషం కలిపి అమాయకులను చంపాలని చూసిన అహ్మద్

న్యూఢిల్లీ,నవంబర్19,(నిజం చెప్పుతాం)
ఆముదం గింజల నుంచి అత్యంత ప్రమాదకర విషం (రైసిన్) తయారు చేసి అమాయకుల ప్రాణాలు తీయాలని చూసిన ఉగ్రవాది అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ పై జైలులో దాడి జరిగింది. అహ్మద్ ను యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించిన విషయం విదితమే.

## సాయి బోధించిన ప్రేమ, సేవా మార్గం
# ప్రపంచానికి ఆదర్శం

**‘వోకల్ ఫర్ లోకల్’ మంత్రం.. పుట్టపర్తి వేదికగా ప్రధాని మోదీ కీలక పిలుపు**

- పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ
- రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని
- “లవ్ ఆల్, సర్వ్ ఆల్” అనే ఆయన సందేశం
- బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ
- దేశం ‘వికసిత్ భారత్’ లక్ష్యంతో ముందుకు సాగుతోంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



అమరావతి,నవంబర్19,(నిజం చెపుతాం)
శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ. 100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు. హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జీవితం ‘వసుధైవ కుటుంబం’ అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. “లవ్ ఆల్, సర్వ్ ఆల్” అనే ఆయన సందేశం అజరామరమని, బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన
# సీఎం రేవంత్

- స్వయం సహాయ సంఘాల మహిళలకు సీఎం ఇందిరమ్మ చీరలు పంపిణీ
- చీరల పంపిణీ మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్19,(నిజం చెపుతాం)
నెక్లెస్ రోడ్ జంక్షన్‌లో ఇందిరమ్మ చీరాల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. స్వయం సహాయ సంఘాల మహిళలకు సీఎం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ జరుగుతోందని ముఖ్యమంత్రి చెప్పారు. చీరల పంపిణీ మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చీరల పంపిణీ కోసం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.



## జీహెచ్ఎంసీ ఎన్నికలకు
# సిద్ధం

- కూకట్‌పల్లిలో పార్టీ నేతలతో కీలక సమావేశం

హైదరాబాద్,నవంబర్19,(నిజం చెపుతాం)
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

## ఇస్లాంలో ఆత్మాహుతి, అమాయకుల హత్య
# నిషిద్ధం

- ఢిల్లీ పేలుళ్ల నిందితుడి వీడియోపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ
- కొత్త ఉగ్రవాద ముఠాపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించిన ఒవైసీ



హైదరాబాద్,నవంబర్19,(నిజం చెపుతాం)
ఆత్మాహుతి దాడిని “అమరత్వం”గా అభివర్ణిస్తూ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ ఉన్-నబీ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మాహుతి (ఆత్మహత్య) ‘హరామ్’ (నిషిద్ధం) అని, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఇది ఉగ్రవాదమే తప్ప మరేమీ కాదని తేల్చి చెప్పారు.




## రాజ్యాంగబద్ధంగా ప్రజల్లో ఉండి
# పోరాడాలి

- మావోయిస్టులు లొంగిపోవాలన్న మాజీ నేత వేణుగోపాల్
- హిడ్మా సహా ఆరుగురి మృతిపై తీవ్ర విచారం

హైదరాబాద్,నవంబర్19,(నిజం చెపుతాం)
మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని విడనాడి, జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు మాజీ నేత మల్లోజుల వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

## మారేడుమిల్లి అడవుల్లో మరో
# భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టుల మృతి
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్



న్యూఢిల్లీ,నవంబర్19,(నిజం చెపుతాం)
అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.



## ఇండిగోకు
# డీజీసీఏ షాక్

- ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు రూ. 20 లక్షల జరిమానా
- నిబంధనలు ఉల్లంఘించినందుకు డీజీసీఏ చర్యలు
- ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో సొంత ప్రొసీజర్ అమలు

న్యూఢిల్లీ,నవంబర్19,(నిజం చెపుతాం)
ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) భారీ జరిమానా విధించింది. ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో ఇన్‌స్ట్రుమెంట్ ఫ్లైట్ ప్రొసీజర్‌కు సంబంధించి నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను, రూ. 20 లక్షల ఫైన్ కట్టాలని ఆదేశించింది.

## హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం, రాష్ట్రం
# 50:50 వాటా

- నగరంలో అదనంగా 160 కి.మీ. మెట్రో లైన్ల నిర్మాణంపై ప్రతిపాదనలు
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్న కేంద్రం
- మూసీ నది అభివృద్ధికి అమృత్ పథకం కింద నిధులు

హైదరాబాద్,నవంబర్19,(నిజం చెపుతాం)



భాగ్యనగర మెట్రో రైల్ విస్తరణ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరించుకోవాలని యోచిస్తున్నట్లు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్‌లో అదనంగా 160 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినట్లు ఆయన వెల్లడించారు.

## అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్
# రెండో విడత నిధులు విడుదల

**అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు- రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు**

- రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు కేటాయింపు
- ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ చేసిన ప్రభుత్వం




అమరావతి,నవంబర్19,(నిజం చెపుతాం)
ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 3,200 కోట్లు జమ అయ్యాయి. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత ‘మన గ్రోమోర్’ ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఖనిలో..ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..





**- మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు**

**- ఉక్కు మహిళా ఇందిరమ్మ**

రామగుండం నవంబర్ 19, (నిజం న్యూస్)రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర,బుధవారం రోజున మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా,వారి చిత్రపటానికి పూల మాలలేసి, నివాళులర్పించిన శాసనసభ్యులు.
ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ...
భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి,దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు,పక్కా ఇల్లు నిర్మించి,భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు.ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి..

**-**
**అదనపు(రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు**

**- సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి**

**- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**





రామగుండం నవంబర్ 19, (నిజం న్యూస్)వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ)కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో.. అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గోన్నారు.ఈ సందర్భంగా..అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లలో వయో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆర్.బి.ఐ నిబంధనలు ప్రకారం రుణాల జారీ అవకాశాలు పరిశీలిస్తామని తెలిపారు.వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని,వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ.. ఉండాలని అదనపు కలెక్టర్ కోరారు.సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా,గత సంవత్సరం నుండి,ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను,వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు వివరించారు.ఈ సందర్భంగా.. కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారుఈ కార్యక్రమంలో..జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్,అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వయోవృద్ధులు,వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ నునవత్ రమేష్ నాయక్


గూడూరు ప్రతినిధి నవంబర్ 19 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధి శివాలయం వీధికి చెందిన హెూంగార్డు రాజపేట సతీష్ కొద్దిరోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అరక్వింట బియ్యం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండదండగ ఉంటామని భరోసా ఇచ్చిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు వెంగంపేట మాజీ సర్పంచ్ మండల నాయకులు కట్ల విష్ణు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ గోపగాని యాదగిరి మాజీ సిటి యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ నూకల శీను నూనావత్ శ్రీకాంత్ పీరియ మంగ్య యుగంధర్ రమేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు



# షీ టీమ్స్ మహిళ భద్రత కు ఆపన్న హస్తం




రామగుండం నవంబర్ 19,( నిజం న్యూస్) రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్,గోదావరిఖని, శ్రీనగర్ కాలనీ లోని, గౌతమి ఐటీఐ కాలేజీ విద్యార్థులకు షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో.. అవగాహన సదస్సు నిర్వహించి యువతులు భద్రంగా, నిస్సంకోచంగా జీవించేలా తెలంగాణ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీమ్స్ అవగాహన కార్యక్రమాలు శనివారం జరిగింది. మహిళలపై జరిగే ఈవ్ టీజింగ్,హరాస్మెంట్, స్టాకింగ్,సోషల్ మీడియా వేధింపులు వంటి ఘటనలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలపై అవగాహనా కల్పించారు.ఎస్ ఐ మాట్లాడుతూ...మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయిల జోలికి వెళ్తే ఎలాంటి చర్యలు తీసుకోబడుతాయానీ తెలిపారు.పబ్లిక్ ప్లేసులు, పాఠశాల,కాలేజీలు, బస్ స్టాండ్లు, మార్కెట్లలో గస్తీ, మొబైల్ పట్రోలింగ్ తో పాటు సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా ఎలాంటి సంకోచం లేకుండా డయల్ 100, షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700 నంబర్ కు ఫోన్ చేసి, సమస్య తెలపాలని అదేవిదంగా సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే,సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో..షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్,స్నేహలత, మరియు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వేప చెట్టు ఎండితే ఏదైనా వ్యాధి రావచ్చు... బిజెపి కిసాన్ మోర్చా నాయకులు ఎంపీ బాలకృష్ణ

జడ్చర్ల నవంబర్ 19 (నిజం చెపుతాం) గతము లో కరోనావ్యాధి కన్న ముందు వేపచెట్లకు ఎండు తెగులు సోకి చెట్లు పూర్తిగా ఎండిపోయిఆకు రాలి వేప చెట్లు ఎండిపోయిన తర్వాత కరోనావచ్చింది, ప్రభు త్వం వెంటనే దీనిపై శ్రద్దవహించి ముందు జాగ్రత్త చర్యలుతీసుకోవాలనికోరుతున్నాము,గత 5 సంవత్సరాల క్రితం ఇదేట మాదిరిగా వేపచెట్లు ఎండినప్పుడు కరోనా వ్యాది వచ్చింది అదే విదంగా ఇప్పుడు కూడా రాలి పోతున్నాయి, ఈ ఫోటో కోర్టు ఆవరణ లోనిది బయట ఎక్కడ చూసినా చాలా ప్రాంతా ల్లో ఇదే మాదిరిగా కనిపిస్తుంది అని.యంబి బాల కృష్ణ తెలియజేశారు



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

జడ్చర్ల నవంబర్ 19 (నిజం చెపుతాం) బుధవారం పాత బజార్ హరిజనవాడ స్కూల్లో విద్యార్థినిలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గోవింద్ నాయక్ , %ట%లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాద్మీ ధ్రువ, సెక్రెటరీ కాల్వ రాధికరామ్ రెడ్డి , ట్రెజరర్ కొండూరు వెంకటేష్ , స్థానిక కౌన్సిలర్ సుంకసారి రమేష్ పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలుపై రైతుల పక్షణ బి ఆర్ ఎస్ పార్టీ చేసిన ధర్నాలతో దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

జడ్చర్ల నవంబర్ 19 (నిజం చెపుతాం) రైతులు పండించిన పత్తి పంటను షరతులతో కొనుగోలు చేయడం వల్ల రైతులు నష్టపోవడం జరుగుతుంది అని బి ఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షణ నిన్న సీసీఐ కొనుగోలు కేంద్రాల దగ్గర ధర్నా చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నుండి ఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించడం జరిగింది.ఇది రైతుల బి ఆర్ ఎస్ పార్టీ విజయంగా భావిస్తూ. మునుముందు రైతులకు వ్యతిరేకంగా ఏ నిర్ణయాలు తీసుకున్నా దాని వ్యతిరేకిస్తూ రైతులకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య రాష్ట్ర సర్పంచుల మాజీ అధ్యక్షులు ప్రనిల్ చందర్ బీఆర్ఎస్



నాయకులు రఘుపతి రెడ్డి శంకర్ నాయక్ బి కృష్ణారెడ్డి కరాటే శ్రీను పరమటయ్య ఇమ్ము తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

జడ్చర్ల నవంబర్ 19, (నిజం చెపుతాం) పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత %డ% కౌన్సిలర్ చైతన్య చౌహాన్ సుంకసారి రమేష్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మినాజ్ మండల అధ్యక్షులు బుర్ల వెంకటయ్య బుక్క వెంకటేశం నిత్యానందం అశోక్ యాదవ్ సర్ఫరాజ్ బుక్క చెన్నయ్య కాజా ఆసిఫ్ గంగ్య నాయక్ కిషన్ నాయక్ భాస్కర్ రెడ్డి చాగంటి రఘు లక్ష్మమ్మ సుగుణమ్మ లక్ష్మణ్ వాజీర్ వెంకటయ్య సన్నీ కొవ్వూరు కృష్ణారావు కమలం సందీప్ కమలం శేఖర్ కొంగలి ప్రశాంత్ తుంగరఘు రాంప్రసాద్



జగదీశ్వర చారి నయీమ్ ఖాన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు ఆ మహనీయురాలికి కౌరంపేటలో ఘనంగా నివాళులర్పించారు.

# పుస్తకాలు రాజ్యమేలినప్పుడే సమాజంలో రుగ్మతలన్నింటికీ పరిష్కారం

**-క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి అజయ్**

మహబూబాబాద్,నవంబర్.19, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం హై స్కూల్, కాలేజ్ స్థాయి విద్యార్థినిలకు రంగోళి పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.అజయ్ మాట్లాడుతూ పుస్తకాలు రాజ్యమేలినప్పుడే నేటి సమాజంలోని రుగ్మతలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని అన్నారునాడు స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను ఉత్తేజపరిచినవి గ్రంథాలయలే , ఆనాడు గ్రంథాలయాలలోని పుస్తకాలు ,పత్రికలు ప్రజలకు స్వతంత్ర భావన, సమానత్వం, గురించి తెలిపి వారిలో చైతన్యం కలిగించాయి .పౌర గ్రంథాలయాలు సామాజిక , సంస్థలు అనే నానుడికి అనుగుణంగా సమాజానికి సమాచార సేవలు అందిస్తున్నాయి. పేద అట్టడుగు వర్గాల్లో, పేదరిక నిర్మూలనకు, జీవితకాల అభ్యాసం కొరకు పాటు పడుతున్నాయి , ప్రజలు చైతన్యవంతంగా ఉండాలంటే గ్రంథాలయాల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అన్నారు .ఏ దేశంలోనైనా ఏ



ప్రాంతంలోనైనా గ్రంథాలయాలు అచ్చటి ప్రజల ఔన్నత్యానకి ప్రతీకలు. అంతేకాదు గ్రంథాలయాలను ఆలంబనంగా చేసుకొని ఎందరో నిరుద్యోగ యువత విజ్ఞానాన్ని పెంచుకొని ఉన్నంత శిఖరాలు చేరుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ,జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బి భూలక్ష్మి , బి యాదమ్మ, రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, సీనియర్ గ్రంథాలయ పాఠకులు గాదెం శ్యామ్ ప్రసాద్, అబ్బగాని భాస్కర్, పెరుగు కుమార్, వి రవి, సిహెచ్ వెంకన్న, అనిల్ జంపాల నారాయణ ,శారద తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల నవంబర్ 19 (నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి. ఉదండాపూర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన ఫైలును రాబోయే కేబినెట్ మీటింగ్ లో పెట్టి ఆమోదించాలని సీఎంను కోరిన అనిరుధ్ రెడ్డిఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత కొంత మంది ఇంటి నిర్మాణానికి పునాదులు వేసుకోగా అవి ఇందిరమ్మ యాప్ లో అప్ లోడ్ కాకపోవడం వల్ల వారికి బిల్లులు ఆగిపోయాయని, ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారి వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ఇందిరమ్మ యాప్ లో ఉన్న సాంకేతిక సమస్యలు తొలగించి ఆ బిల్లులను సత్వరమే క్లియర్ చేయాలని..రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో తన తాత దేశ్ ముఖ్ పేరిట ఉన్న భూమిని రైతుల పేరిట మార్చడానికి ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపారని, వాటిపై వెంటనే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని అక్కడే ఉన్న రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటిని కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.ఈ విషయంగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి



# ఆర్థిక సహాయం

గూడూరు ప్రతినిధి నవంబర్ 19 నిజం చెబుతాం గూడూరు మండలం శివాలయ వీధి లో కొద్ది రోజుల క్రితం హెూంగార్డు రాజుపేట సతీష్ అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి 50కేజీల బియ్యంసహకారం అందించడం జరిగింది. సహకారం చేసిన వారి ముంజాల పూర్ణచందర్ గౌడ్ గూడూరు మండల కాంగ్రెస్ఐ పార్టీ సీనియర్ నాయకులు జై హనుమాన్




మెడికల్ స్టోర్. యజమాని 25 కేజీలబియ్యము గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దళిత రత్న బోడ ఎల్లయ్య వినాయక కిరాణం. యజమాని 25 కేజీల బియ్యము సహకారం చేసినారు తదనంతరం. గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సపాయి సిబ్బందికి. చీరలు అందియడం జరిగింది. పలు కుటుంబాలను పరామర్శించడం జరిగింది

## మారేడు మిల్లిలో జరిగింది, ముమ్మాటికి భూటాకపు ఎన్కౌంటరే

**- తక్షణమే న్యాయ విచారణ జరిపించాలి.**
**- సిపిఐ (ఎంల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అశోక్**

మహబూబాబాద్,19,నవంబర్ టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మొన్న అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలో ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఆదివాసి ఆరాధ్యుడైన కామ్రేడ్ మడివి హిడ్మా అతని భార్యతో పాటు మరొక నలుగురుని క్రూరంగా చిత్రహింసలు పెట్టి చంపివేసి ఎప్పటి లాగేఎన్కౌంటర్ కట్టుకథ అల్లినారు. కేంద్ర మతోన్మాత మోడీ, అమిత్ షా ల బీజేపీ ప్రభుత్వం సామ్రాజ్యవాదుల మెప్పుకోసం వచ్చేమార్చినాటికి మావోయిస్టు తీవ్రవాదాన్ని అంతమొందిస్తాం, మావోయిస్టుల నుండి ముక్తిభారత్ చేస్తామని హిట్లర్ లాంటి ప్రకటనలు చేసినారు, చేస్తున్నారు. హిడ్మా లాంటి విప్లవకారులు అవినీతి చేసి వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయలేదు సమాజంలో ప్రజలకు ఎలాంటి నష్టం కలిగే పనులు చేయలేదు అసమానతలు, అవినీతి, అనుచివేత, దోపిడీ, నిరుద్యోగ సమస్య కు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేశాడు. గిరిజన అటవీ ప్రాంతాల్లో వారి వనరులు వారికే ఉపయోగ పడాలన్నాడు అందరికీ దక్కని అభివృద్ధి ఒక అభివృద్ధి కాదన్నాడు అభివృద్ధి అంటే ప్రకృతిని ధ్వంసం చేసి ఒక వర్గానికి మేలు చేసే అభివృద్ధి ఒక అభివృద్ధి కాదన్నాడు అందుకే హిడ్మా మెజారిటీ ప్రజల ఆరాధ్యుడైనాడు. గత 40 సంవత్సరాల క్రితం ప్రజల ముఖ్యంగా, తోటి ఆదివాసులపై జరుగుతున్న దోపిడీ, అచివేత, దౌర్జన్యాలను చూసి చలించి ప్రజలను జాగృత పరుచుటకు తుపాకీతో అడవిబాట పట్టినాడు. దండకారణ్యంలో విలువైన అటవీ సంపదతో పాటు అతి విలువైన 42రకాల ఖనిజ సంపదను కేంద్రప్రభుత్వం అనుకూలురైన బహుళ జాతి సంస్థలు, సామ్రాజ్య వాదులకు కట్టబెట్టుచున్నది. దీని వలన అటవీధ్వంసం అయి, సహజవనులు లూటీ అయితే మా మనగడకే ప్రమాదమని, మా జాతి అదృశ్యమవుతుందని, ఎదురు తిరిగిన గిరిజనులను కాల్చిచంపుతూ, గూడాలను తగలబెడుతున్నారు. ఈ దురాగతాలు ప్రశ్నించిన వారిని, మేధావులను నిర్బంధిస్తూ అర్బన్ నక్సలైట్ల పేరుతో అణచివేస్తున్నారు. ఇందులో భాగమే కామ్రేడ్ హిడ్మా తదితరుల బూటకటపు ఎన్కౌంటర్. అలాగే తిప్పరి తిరుపతి/ దేవోజి తదితరులను కూడా పోలీసులు వారి అదుపులో ఉంచుకొని తీవ్ర చిత్రహింసలు పెడుతున్నారు. వారిని కూడా రాజ్యం చంపే ప్రమాదం ఉన్నది. వారిని తక్షణమే కోర్టులో హాజరు పరిచాలి. కౌంటర్ పై సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలి. దండకారణ్యం లోని కేంద్ర పారా మిలటరీ బలగాలను వెనక్కి పిలిపించాలి.

## కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ






**- వివిధ జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వీడియో కాన్ఫరెన్స్..**

మహబూబాబాద్,19,నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా, మండల సమైక్య సభ్యులు తదితరలతో కలిసి పాల్గొన్నారు వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాంఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు వాటికి మహిళలను యజమానులను చేశాం స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తోంది. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

# వరల్డ్ టాయిలెట్ డే






**-నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో..**
**-ఖని:బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ప్రజా మరుగుదొడ్ల వద్ద మాస్ క్లీనింగ్..**

రామగుండం నవంబర్ 19, (నిజం న్యూస్)వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించుకొని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో..గోదావరిఖని బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ప్రజా మరుగు దొడ్ల వద్ద మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్,నాగ భూషణం, సంపత్,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,వార్డు అధికారులు,వార్డు అసిస్టెంట్ లు,సానిటరీ జవాన్లు,ఎకో వారియర్స్ ప్రతినిధులు కరుణాకర్ తదితరులు శ్రమదానం చేసి,మరుగుదొడ్ల ఆవరణ లోపలా,బయటా శుభ్రం చేశారు.

## అంగారకుడిపై వింత రాయి.. దానిలో ఇనుము, నికెల్!

అంగారక గ్రహంపై పరిశోధనలు చేస్తున్న నాసా పర్సెవరెన్స్ రోవర్ ఒక వింత బండరాయిని గుర్తించింది. జెజెరో క్రేటర్ సమీపంలోని వెర్నోడెన్ అనే ప్రాంతంలో కనుగొన్న ఈ 80 సెంటీమీటర్ల (సుమారు 31 అంగుళాల) రాయి, అక్కడి పరిసరాలకు భిన్నంగా ఉ ండటంతో శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచింది. ఈ రాయికి “ఫిప్సాక్సలా” అని నాసా పేరు పెట్టింది. సెప్టెంబర్ 19, 2025న రోవర్‌లోని మాస్ట్‌క్యామ్-జెడ్ కెమెరా ఈ చిత్రాన్ని తీసింది.

## అంజనాద్రి గుట్టపై, సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు





**- కార్తీక మాస%శీ% సందర్భంగా..**

రామగుండం నవంబర్ 19, (నిజం న్యూస్)ఆంజనేయ స్వామి ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,వేడుకున్నట్లు రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్ రాజ్ ఠాకూర్ తెలిపారు.
ఈ మేరకు పెద్దపల్లి జిల్లా, రామగుండం బి-పవర్ హౌస్ సమీపంలోని హనుమాన్ జంక్షన్, అంజనాద్రి గుట్టపై సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు.పవిత్ర కార్తీక మాసం సందర్భంగా.. గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో.. నియోజకవర్గ పరిధిలోని పుణ్య దంపతులు,భక్తులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.

## బయ్యారం యునాని వైద్యశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

బయ్యారం:నవంబర్.19.(నిజం చెపుతాం)నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభమై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను బయ్యారం ప్రభుత్వ యునాని వైద్యశాలలో డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది కి గ్రామంలో యువకుల చేతమాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.




# గంధంపల్లిలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

బయ్యారం:నవంబర్.19. (నిజం చెపుతాం)దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తపేట గంధంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఊరకుంట వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రవీణ్ నాయక్ ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరవనిత, సంక్షోభాలను సవాళ్లను స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశాభివృద్ధి,సమాజ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కారుబోతుల రామ్మూర్తి,జూలకంటి సీతారామరెడ్డి, చల్లా సురేష్,కొలిపాక రవి,గట్టు శ్రీను, గుర్రం అన్నపూర్ణ,రాందాసు, చెరుకుపల్లి రవి,పుల్లూరి బాలరాజు,భూక్య శ్రీను,కొండ సంతోష్, బోడ సాయి కృష్ణ,పున్నం రామయ్య, ముత్తంశెట్టి రవి,చారి అన్న,విజయ్, సత్యం మేస్త్రి,వీరన్న,మురళి స్వామి, రంగు రామదాసు,దేశినేని శ్రీను,భూక్య శ్రీను,సతీష్,దుర్గ ప్రసాద్,పెనుగొండ నరేష్,టీవి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ.





**- -వ్యవసాయ అధికారి కే.రాజు.**

బయ్యారం:నవంబర్. 19.(నిజం చెపుతాం) బయ్యారం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఏఓ రైతులతో మాట్లాడి,వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి,కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. తేమశాతం యంత్రం సహాయంతో పరీక్షించి,పంట నాణ్యతను అంచనా వేశారు.కొనుగోలు కేంద్రంలో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పంట తేమ శాతం,నాణ్యత ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పని చేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను ఏఓ పరిశీలించారు.రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమలో ఏఈఓ ఫయాజ్,సెంటర్ ఇంచార్జ్ సతీష్,ట్యాబ్ ఆపరేటర్ గణేష్,రైతులు, హమాలీలు తదితరులు ఉన్నారు.

## హామీ ఇచ్చి ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి

**- చిన్నారుల భవిష్యత్తు కోసం లక్ష రూపాయల సహాయం**

సంస్థాన్ నారాయణపురం, నవంబర్19,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బొడిగె రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి,వారి కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మృతి చెందిన పిల్లల భవిష్యత్తు కోసం అదనంగా 1 ఒక లక్ష రూపాయల సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి.కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇప్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా పార్టీ



కార్యకర్తలకు నిరుపేద కుటుంబాలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉ ంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నర్సింహ్మా,సీనియర్ నాయకులు చెక్క నర్సింహ్మా,బైకని నరేందర్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్,మాజీ వార్డు మెంబర్ బోయినినర్సింహ్మా,యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు జున్ను,చింతల లింగస్వామి,మినుగు గోపాల్,ఏపూరి శివయ్య,దుర్గం ముత్యాలు,పెద్దగోని వెంకటేష్,పెద్దగోని కృష్ణయ్య, తదితరులు,పాల్గొన్నారు.

# ఘనంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ వర్ధంతి





సంస్థాన్ నారాయణపురం,నవంబర్19,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాలను మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి,నివాళులు అర్పిస్తూ కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచినా అని చెప్పారు.గరీబీ హటావో,హరిజన గిరిజన,సంక్షేమాలు బ్యాంకుల జాతీయకరణ రాజభరణాల రద్దు సంస్కరణలు తీసుకొచ్చి దేశములోనే మహోన్నతమైన మార్పుకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయురాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కారంటోత్ బిక్షపతి నాయక్,కార్యదర్శి నోముల మాధవరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మండల నాయకులు ఉప్పల లింగస్వామి,దోనూరు జైపాల్ రెడ్డి,సుర్వి ముత్యాలు,యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరంటోతు రమేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,బాలగోని మల్లేష్ గౌడ్,రవికుమార్, అబ్బనగొని వంశీ యాదవ్,శేఖర్,పర్సనబోయిన నరసింహ,కేసాని దిలీప్,సింగం కృష్ణ, గార్లపాటి వెంకటేశం గుప్తా,చిలువేరు నరసింహ,మినుగు గోపాలు,సుభాష్ గౌడ్,చిలువేరు పాలా అంజయ్య,తదితరులు,పాల్గొన్నారు.

# ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో మహిళా కాంగ్రెస్ సేవా కార్యక్రమం





ఆలేరు నవంబర్ 19 (నిజం చెపుతాం) జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలకు ప్రియదర్శిని ఉడాన్ సానిటరీ నాప్కిన్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు.ఇందిరా గాంధీ 108వ జయంతి పురస్కరించుకుని విద్యార్థినులకు నాప్కిన్స్ అందజేస్తూ,ప్రతినెల జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 200 మంది బాలికలకు ఈ నాప్కిన్స్ ఉచితంగా అందజేయబడుతున్నాయని నీలం పద్మ తెలిపారు.ఇందిరా గాంధీ సేవలను స్మరించుకుంటూ నీలం పద్మ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి,భారతరత్న ఇందిరా గాంధీ దేశ సమైక్యానికి,పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన మహానేత.గరీబ్ హటావో నినాదంతో భారత ప్రజలతో మమేకమై,పేదలకు ఇండ్ల పంపిణీ,భూమిలేని వారికి భూకట్టాలు,20 సూత్రాల పథకం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి దేశాన్ని ఒక తాటిపైకి తెచ్చిన ఘన నాయకురాలు అని ప్రశంసించారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ,కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నేడు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా లాంఛనంగా ప్రారంభించారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత,బ్లాక్ అధ్యక్షురాలు మాధవి,మండల అధ్యక్షులు రేణుక,ఝాన్సీ,పాము అనిత,పరంజ్యోతి,సరోజనమ్,జ్యోతి,రేణుక,భాగ్య,మండల కమిటీ సభ్యులు,టౌన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ

**- అన్న ప్రసాద ధాత ముచ్చపోతుల శ్రీనివాస్, గీతమ్మ దంపతులు**



మునుగోడు నవంబర్ 19 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలో శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్,గీతమ్మ దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప,హనుమాన్ మరియు శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామం మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిలి నాగరాజు, మాజీ వార్డు సభ్యుడు పందుల నరసింహ,బండారి ఎల్లేష్, గుంటుక కృష్ణయ్య,గురు స్వాములు పోలే వెంకటేశ్వర్లు, మిరియాల రమాశంకర్,ఆలయ పూజారి శ్రీనివాసచారి,అయ్యప్ప హనుమాన్,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంతపురిలో పండ్ల పంపిణీ



ఆలేరు, నవంబర్ 19 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని మంతపురి గ్రామంలో భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన భారతరత్న భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా వేడుకలు విశేషంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశ నిర్మాణంలో పోషించిన పాత్రను స్మరించుకుంటూ,త్యాగం,ధైర్యసాహసం,రాజకీయ దూరదృష్టి,దేశ సమైక్యత కోసం చేసిన కృషిని గ్రామ నేతలు వివరించారు.నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ గారు దేశాన్ని అంతర్జాతీయ వేదికపై గర్వంగా నిలబెట్టిన మహా నాయకురాలు అని,పేదల సంక్షేమం,రైతుల అభివృద్ధి,మహిళా సాధికారత,జాతీయ భద్రత కోసం ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు.గరీబ్ హటావో' వంటి నినాదాలు దేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికాయని అన్నారు.జయంతి సందర్భంగా గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి,స్కూల్ విద్యార్థులకు పోషకాహారంగా పండ్ల పంపిణీ చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవలు భారతదేశ అభివృద్ధి పునాది రూపంలో నిలిచాయని,ఆ నాయకత్వం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఇటువంటి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కస్తూరి కిష్టయ్య,పశువుల సంతోష్ రెడ్డి,పల్లె రాజాలు,గుమ్మడి సోమయ్య,పల్లె రాజయ్య గౌడ్,ఐలి శ్రీనివాస్,నువ్వుల శ్రీనివాస్,నువ్వుల రమేష్,ఐలి అంజయ్య గౌడ్,కళ్లెం రామ్ నర్సయ్య గౌడ్,బొల్లం నరసన్న,గ్రామ కార్యకర్తలు, యువత,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



మునుగోడు నవంబర్ 19 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరవనిత, సంక్షోభాలను సవాళ్ళుగా స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళా దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాదగోని రాజేష్ గౌడ్, తాటికొండ సైదులు, నకరికంటి యాదయ్య, పందుల నరసింహ, పందుల భాస్కర్, పాల్వాయి జితేందర్ రెడ్డి, కుంభం చెన్నారెడ్డి, జంగిలి నాగరాజ్, దండు లింగస్వామి, జాల మణి, బోయపర్తి ప్రసాద్, దుబ్బ రవి, బొందు రవి, సింగం గిరి తదితరులు పాల్గొన్నారు...

# డిండి ఆదర్శ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానము

**- మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి: మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యా నాయక్**



డిండి నవంబర్ 19, నిజంచెపుతాం:డిండి గుండ్లపల్లి మండలంలోని ఆదర్శ బాలికల హాస్టల్ లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ (1) పోస్టుల నియామకానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి(ఎంఈవో) ఇస్లావత్ గోప్యా నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుండి 22వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థుల వయస్సు 18సంవత్సరముల నుండి 45 సంవత్సరంల లోపు ఉండి 7వ తరగతి ఉత్తీర్ణత పత్రము, ఆధార్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రము (రెసిడెన్స్ సర్టిఫికెట్) తోపాటు వంటలో అనుభవం కలిగిన పత్రాలను గుండ్లపల్లి ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో కేర్ టేకర్ అశ్విని గారికి అందజేయాలని పేర్కొన్నారు.

# అనేక త్యాగాలతో నిలిచిన పార్టీ సిపిఐ

**- ప్రపంచం మొత్తం కమ్యూనిస్టు వైపై ఆలోచన చేస్తుంది**

**- ఒక్క సిపిఐ కార్యకర్త వెయ్యి మందితో సమానం**

**- బస్సు ప్రచార జాత కార్యక్రమంలో మాట్లాడిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటిసత్యం**



మునుగోడు నవంబర్ 19 (నిజం న్యూస్): దేశంలో అనేక పోరాటాలతో త్యాగాలతో పెత్తందాని వ్యవస్థకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సిపిఐ అని నలగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో నిర్వహించి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ. ఈనెల 15న గద్వాల నుంచి ఖమ్మం వరకు కొనసాగుతున్న ప్రచార బస్సు జాత బుధవారం మునుగోడు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం మరింత పెరగనుందని ప్రపంచం మొత్తం కమ్యూనిస్టుల నాయకత్వాన్ని కోరుకుంటుందని అన్నారు. దేశంలో స్వాతంత్రం వచ్చాక పేద ప్రజలకు ప్రభుత్వ భూములను పంచాలని పోరాడిన ఏకైక పార్టీసిపిఐ .అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టాల కోసం నిరంతరం సిపిఐ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్టుల కోసం సిపిఐ చేసిన అలుపెరుగని పోరాటాలతోనే సాగునీటి ప్రాజెక్టులు సాధించామని అన్నారు. దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పూర్వగామి శక్తులు కోరుకుంటున్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలో పిత్తందారులకు వ్యతిరేకంగా నిజాం సర్కార్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ సమరశీల పోరాటాలు చేసిందన్నారు. ఒక్కొక్క కమ్యూనిస్టు కార్యకర్త వెయ్యి మంది కార్యకర్తలతో సమానమని అన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో సిసిఐ కొనుగోళ్లలో ఎకరానికి 7 క్వింటాల కు పరిమితి చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వంపై ఆయన విమర్శించారు. ఈనెల 26న ఖమ్మం జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు. కార్మికులు కర్షకులు శ్రామికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు %ఎ%.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బుల్గురి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య, బండమీది యాదయ్య, మందులపాండు, వనం వెంకన్న, ఉప్పునూతల రమేష్, కాగితం వెంకన్న, మాధగోని సత్తమ్మ, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, బండారు శంకర్,కట్కూరి లింగస్వామి,చాపల విప్లవ్, ఉదయ్, గోపికూరు ఉదయ్ కుమార్, కట్ట దశరథ, నందిపాటి అశోక్ సతీష్ తదితరులు పాల్గొన్నారు...

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





అడవిదేవులపల్లి:నవంబర్ 19(నిజం న్యూస)అడవిదేవులపల్లి మండల పరిధిలోని ఉల్సాయపాలెం గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు ఐకేపీ కేంద్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని అన్నారు. ప్రతి సంవత్సరం ఏ నిబంధనలు ఉన్నాయో ఈ సంవత్సరం కూడా అదే నియమ నిబంధనలతో ఏకేపీ కేంద్రం కొనసాగుతుందని తెలిపారు. అలాగే పట్టణానికి రావడానికి ఇబ్బంది లేకుండా 500 రూపాయల బోనస్ తో కూడుకున్న ఐకెపి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే మొలకచెర్ల ప్రాంతంలో మరొక ఐకెపి కేంద్రం కావాలని రైతులు కోరగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్పందించి అటువైపు గ్రామాలకు కూడా ఈ సదుపాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాగ్యా నాయక్, ఇంచార్జ్ ఎంపీడీవో మోసిన్, వ్యవసాయ శాఖ అధికారి సరిత,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, మండల అధ్యక్షుడు బాలు నాయక్, బండి నాగేశ్వరరావు, బండి నరసింహారావు, కొర్ర అశోక్ నాయక్,హనుమా, లాలు,నారాయణ,హనుమంతు,లచ్చు, రవి, మోతీలాల్,బుజ్జి,వీరాంజనే యులు,బొజ్జ,అనూప్, పుల్సింగ్,తులస్య, ఐకెపి కేంద్రం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కాటమయ్యబస్తీలో పందుల దాడితో భారీగా వరి పంట నష్టం





**- రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్**

ఆలేరు నవంబర్ 19 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాటమయ్యబస్తీ ప్రాంతంలో పందుల దాడితో వరి పంటలు భారీగా నష్టపోవడంతో స్థానిక రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.బుధవారం రోజున సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ.ఇక్బాల్,సిపిఎం నాయకుడు మోరిగాడి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు నష్టపోయిన పొలాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు చిన్నం రాములు రెండు ఎకరాల్లో సాగు చేసిన వరి పంటలో ఒక ఎకరం వరి పంటను గత రెండు రోజుల్లో పందులు పూర్తిగా నాశనం చేశాయని,కనీసం వడ్ల గింజ కూడా కనిపించని పరిస్థితి ఉందని బాధిత రైతులు కన్నీళ్లతో వివరించారని తెలిపారు.వరి పక్కనే ఉన్న పత్తి పంట సైతం పందుల దాడికి గురై నష్టపోయిందని పేర్కొన్నారు.కేవలం చిన్నం రాములు మాత్రమే కాకుండా ప్రక్కన రైతులు మోరిగాడి శ్రీను,జలంధర్,వల్లపురెడ్డి సాయిరెడ్డి,మోరిగాడి బాలయ్య,ఘనగాని మల్లేష్,రాజబోయిన జలంధర్ తదితర రైతుల దాదాపు పది ఎకరాల పంటను పందులు నాశనం చేశాయని నాయకులు వివరించారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికే ఇలా నష్టపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పందుల సమస్యపై గతంలో ఎన్నోసార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు నష్టపోల్సి వచ్చిందని విమర్శించారు.ఈ నేపథ్యంలో నష్టపోయిన పొలాలను తక్షణమే పరిశీలించి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని,లేకపోతే బహిరంగ ప్రదేశాలలో పందులను పెంచుతున్న యజమానుల నుండి నష్టపరిహారం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు తాహసిల్దార్ ఆంజనేయులు కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు,మోరిగాడి మహేష్,మోరిగాడి బాలయ్య,కావడీ రామచంద్రయ్య,మోరిగాడి అంజయ్య,జలంధర్,రామచంద్రయ్య,అంజయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దూదివెంకటాపురంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ చేసిన:ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రాజపేట,నవంబర్19(నిజంచెపుతాం) విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామంలో రూ. 4 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ సబ్– స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే అయిలయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ దేననిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య గౌడ్,మహేందర్ గౌడ్,ఇంజ నరేష్,గుల్లెన అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తహసిల్దార్



అనిత, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగ శ్రీనివాస్**



ఆత్మకూర్(ఎం) నవంబర్ 19(నిజం చెపుతాం) భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమి ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగ శ్రీనివాస్ అన్నారు పల్లెర్ల గ్రామంలో ఉన్న 58 వ సర్వే నెంబర్ భూమిని గత ప్రభుత్వం 10 సంవత్సరాల క్రితం ఆధీనంలోకి తీసుకున్నది. ప్రభుత్వ భూమిని అధికారులు పరిశీలించి గ్రామంలో భూమి లేని నిరుపేదలకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, 19,నవంబర్, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)బ్యాంకర్లు జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లా లక్ష్యాలను సాధించాలని,రుణాల పంపిణీలో నిర్దేశిత పూర్తి స్థాయిలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. పంట, హార్టికల్చర్, సెరికల్చర్, ముద్ర, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్, పీఎంఈజీపి, స్వయం సహాయక బృందాల లింకేజ్, పీఎం స్వనిధి, తదితర రుణాలు పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది, జిల్లా లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు జిల్లాలో ఇప్పటివరకు క్రాఫ్ లోన్స్ 43,91 శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 57.96 శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 47.99 శాతం లక్ష్యాలను పీఎం స్వనిది 99.53 శాతం పూర్తి చేశారన్నారు,పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు




అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు, రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని,సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు.వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారుకూరగాయలు పంటల (హార్టికల్చర్) విభాగం కు చెందిన రుణాలను త్వరగా రైతులకు అందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ డిబోజిత్ బారువ,డీఆర్డీఓ మధుసూదన రాజు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కె .యాదగిరి,నాబార్డు ఏజీఎం చైతన్య రవి,డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియాన్న, మెప్మా పీడీ విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, యుబీఐ డీజీఎం కమలాకర్, డిసీసీబి బి.కృష్ణమోహన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ షరీఫ్, వేణు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేం.

**-సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**



బయ్యారం:నవంబర్.19(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలోభారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 109వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా బయ్యారం మండల సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా దేశంలో అనేక మార్పులు తెచ్చి అభివృద్ధికి దోహదపడ్డారన్నారు.ఆమె తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లే ఈరోజు దేశం ప్రపంచ దేశాల స్థాయిలో అగ్రగామిగా నిలిచిందన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం, హరిత విప్లవం,గరీబీ హటావో అని నినాదంతో ముందుకువెళ్లిన నాయకురాలు ఇందిరాగాంధీ అని ఆయన పేర్కొన్నారు.పేదరికాన్ని నిర్మూలించాలని నెహ్రూ ఆశయం మేరకు ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం తీసుకొచ్చారన్నారు.ఇందిరా గాంధీ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో రాసామల్ల నాగేశ్వరరావు,వీరారెడ్డి,వెంకటపతి,బానోతు నాగరాజు,సుమన్,భాస్కర్ రెడ్డి, బాబు,దూదిమెట్ల లింగయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ దినోత్సవం

కాకినాడ, నవంబర్ 19 (నిజం ప్రతినిధి): స్థానిక జనతా ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ నాథ్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం నవంబర్ మూడవ బుధవారం నాడు ప్రపంచ సిఓపిడి దినోత్సవాన్ని పాటిస్తారని,ఈ సంవత్సరం "జీవితానికి మీ ఊపిరితిత్తులు" అనే నినాదంపై దృష్టి పెడుతుందని,ఈ వ్యాధిపై అవగాహన పెంచడం మరియు రోగులకు మద్దతు ఇవ్వడం ఈ దినోత్సవం లక్ష్యం అని తెలిపారు. సి ఓ పి డి రావడానికి అత్యంత ముఖ్యమైన కారణం ధూమపానం అని, అలాగే పారిశ్రామిక దుమ్ము మరియు రసాయనాలకు గురికావడం వంటి వలన ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. పలమనాజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ " క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ అనేది ఊపిరితిత్తుల నుండి గాలి ప్రవాహాన్ని అడ్డుకునే ఒక దీర్ఘకాలిక వ్యాధి అని, ఇది ఊపిరి తీసుకోవడాన్ని కష్టతరం చేస్తుందని,ఇందులో క్రానిక్ బ్రోన్కైటిస్ (దీర్ఘకాలిక శ్వాసనాళాల వాపు) మరియు ఎంఫిసెమా (వాయుకోశాలు దెబ్బతినడం) వంటి పరిస్థితులు కూడా ఉంటాయని, సి ఓ పి డి ముఖ్య లక్షణాలు



శ్వాస ఆడకపోవడం,దీర్ఘకాలిక దగ్గు ,శ్వాసలో గురక , శ్వాసలో పిల్లికూతలు,ఛాతీ బిగుతు,తరచుగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అని చెప్పారు. ఈ వ్యాధి కి చికిత్స ధూమపానం మాని వేయడం, వాయుమార్గాలను తెరవడానికి మరియు శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేయడానికి ఉపయోగించే మందులు (ఇన్హేలర్ల రూపంలో), వాయుమార్గాలలో వాపును తగ్గించడానికి.యాంటిబయాటిక్స్,వ్యాధి తీవ్రతరం అయినప్పుడు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికిఊపిరితిత్తుల పునరావాసం , శ్వాస వ్యాయామాలు మరియుఅవసరమైన రోగులకుఆక్సిజన్ థెరపీ వంటి చికిత్సలు అందజేయాలని అన్నారు.

# అనపర్తిలో మెగా జాబ్ మేళా నిరుద్యోగులందరూ ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యేనల్లమిల్లి**

అనపర్తి, నవంబర్19 (నిజం చెపుతాం న్యూస్):నవంబర్ 23వ తేదీ ఆదివారం అనపర్తి శ్రీ రామారెడ్డి జడ్పీ బాయ్స్ హైస్కూల్లో జరగబోయే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.అనపర్తి మండలంలోని రామవరంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే నల్లమిల్లి, రాష్ట్ర ప్రభుత్వం మరియు వికాస ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ భారీ జాబ్ మేళాలో దాదాపు 20,000 ఖాళీలకు నియామకాలు జరుగనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు అదే రోజు ఆఫర్ లెటర్స్ అందజేయబడతాయని అనారు.ఈ జాబ్ మేళాలో పీపుల్ టెక్,సదర్ల్యాండ్, ఇసుజి,టాటా ఎలక్ట్రానిక్స్,హెూండాయ్, యాక్సిస్ బ్యాంక్, డెక్కన్ ఫార్మా వంటి 35 ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయని తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈరోజు నుంచే అనపర్తిలోని తమ కార్యాలయంలో




దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు.ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలనునెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్,ప్రభుత్వం కట్టుబడి ఉ ందని ఎమ్మెల్యేనల్లమిల్లి పేర్కొన్నారు. నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే బండారు

**- రూ.1.16 కోట్లతో నిర్మించనున్న టెన్సైల్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**
**- ఆధ్యాత్మిక పర్యాటకంలో భాగంగా శరవేగంగా వాడపల్లి అభివృద్ధి**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా, వాడపల్లి :భారతదేశంలో పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని వైజాగ్ ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ అన్నారు. బుధవారం ఆయన వాడపల్లి వేంకటేశ్వరస్వామిని, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తో కలసి వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికారు. ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే బండారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు వారికి వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం వద్ద రూ.1.16 కోట్లతో నిర్మించనున్న టెన్సైల్ షెడ్ నిర్మాణానికి ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు.ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ వాడపల్లి ఆలయం గతంలో కన్నా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీంలో రూ.96కోట్ల



నిధుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఎమ్మెల్యే బండారు తెలిపారు. వాడపల్లి చారిత్రక నాటి ఆలయంగా కనిపిస్తుందని, స్థానిక నాయకుల కృషితో గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ శ్రీ భరత్ అన్నారు. గతంలో ఒకే క్యూలైనుకు అవకాశం ఉన్న ద్వారాలను వెడల్పు చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకులను ఆకర్షించడంలో దేశంలో 3వ స్థానంలో ఏపీ ఉందని, ఎక్కువగా ఆధ్యాత్మిక పర్యాటకానికి మన రాష్ట్రానికి పర్యాటకులు వస్తున్నారన్నారు. తిరుమల, సింహాచలం, విజయవాడ మొదలైన దేవాలయాలతో పాటు వాడపల్లి కూడా ఆ స్థాయిలో అభివృద్ధి సాధించడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ప్రభుత్వం ఆధ్యాత్మిక టూరిజం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయవద్దు

యు. కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) నవంబర్ 19 మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమం ఈరోజు యు. కొత్తపల్లి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనాల సుదర్శన్ మాట్లాడుతూ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు (పిపిపి)పద్ధతి ద్వారా 66 సంవత్సరాల పాటు లీజికి ఇవ్వడం దారుణమని. ప్రతి పేదవాడికి విద్య వైద్యం దూరమవుతున్నావని ఈ విషయమై కూటమి ప్రభుత్వం పునర్ ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉందని.సంతకాల కార్యక్రమంలో ప్రజలు బాగా స్పందిస్తున్నారని ఈ ఆలోచన వెనక్కి తీసుకునే వరకు ఈ ఈ ఉద్యమం ఆగదని.




ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ఎండగడతామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో పలినాటి జోయల్ కామేశ్వరరావు లక్ష్మణ్ వీరభద్రరావు వీరబాబు గోపి ప్రసాద్ సత్యనారాయణ శ్రీను అనంతలక్ష్మి భ్రమరాంబ మరియు పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవ ఏర్పాట్లు...

**- భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించిన%-% ఆర్డిఓ మల్లిబాబు...**



కాకినాడ, నవంబర్ 19 (నిజం ప్రతినిధి):కాకినాడ, కాకినాడ రూరల్ లో వేంచేసి ఉన్న శ్రీ మందేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం ఈనెల 26 న జరగనున్న సుబ్రహ్మణ్యస్వామి షష్టికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లపై అధికారుల, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షష్టికి వచ్చే భక్తులకు స్వామి దర్శనార్థం ఇటువంటి ఆటంకాలు ఉండరాదని స్పష్టం చేశారు ముఖ్యంగా పారిశుధ్యం త్రాగునీరుపై ప్రత్యేక దృష్టి పెట్టి విధంగా పంచాయతీ వారు చర్యలు చేపట్టారన్నారు జరగకుండా పోలీస్ ఆలయ సిబ్బంది ఉత్సవ కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆలయ ఈవో జోగా సత్యనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉచిత దర్శనం, 30 రూపాయలు, 50 రూపాయలు ,ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు . ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కరెంట్ షార్ట్ సర్క్యూట్ లేకుండా ముందుగా తనిఖీ చేయాలని స్వామి దర్శనానికి సుమారు 20000 పైబడి వచ్చే అవకాశం ఉన్న కారణం చేత పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయడం జరిగిందని అదేవిధంగా పార్కింగ్ ప్లేస్ లు కూడా ముందుగా నిర్దేశించిన ప్రాంతంలో ఏర్పాటు చేసేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు .అంతేకాక పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసి నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ పనేంద్ర ,పంచాయతీ కార్యదర్శి జగజీవన్ రామ్, ఎండిఓ సతీష్ ,తాసిల్దార్ లక్ష్మి, డిటి సురేష్ ,ఎస్సై వీరబాబు ,వీఆర్వో రాంబాబు ,ఆలయ కమిటీ సభ్యులు లావణ్య, ఉమా ,శ్రీను, అప్పారావు ,మణికంఠ ,పళ్ళ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


# విద్య, వైద్య సహాయానికి రెడ్ క్రాస్ ట్రస్ట్ కృషి




కాకినాడ, నవంబర్ 19 (నిజం ప్రతినిధి): రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ప్రాంగణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముగ్గురు విద్యార్థులకు 55 వేల స్కాలర్షిప్లు, రెటీనా వ్యాధితో మాట్లాడుతున్న కే గోపాల రెడ్డికి 25 వేల విలువ గల ఇంజక్షన్, జి సత్యనారాయణకు 50 వేల విరిగి విలువ చేసే వినికిడి యంత్రాలు, స్వయం ఉపాధిలో భాగంగా ఒక మహిళకు కుట్టు మిషన్ వెరసి సుమారు ఒక లక్షా 40 వేల విలువ గల సేవా కార్యక్రమాలను అమెరికాలో స్థిరపడిన రెడ్కాన్వెంట్ పూర్వ విద్యార్థి ఎం శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ఎంతో మందికి అనేక రకాలుగా సేవ సహాయ కార్యక్రమాలు అందిస్తోందన్నారు. విద్యా వైద్యం స్వయం ఉపాధి వంటి వాటికి ఈ ట్రస్టు అధిక మొత్తాన్ని బహుకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మాజీ అధ్యక్షుడు డివిఆర్ జగన్నాథరావు, రెడ్నం రమణమూర్తి, శీమకుర్తి పాపారావు, రాయుడు సురేష్ కుమార్, లలిత్ కుమార్, డాక్టర్ శేషగిరి, వివి రామ్ చరణ్, అన్నపూర్ణ, శారద తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అంటే నిర్లక్ష్యమా..

**- అధికారి మారినా పేరు మార్చని ఫుడ్ సేఫ్టీ కార్యాలయం**




కాకినాడ, నవంబర్ 19 (నిజం ప్రతినిధి):సమాచారహక్కు చట్టం వచ్చి ఏళ్ళు గడుస్తున్న కొందరు అధికారులకు మాత్రం మత్తు వదలడం లేదు. దీనికి సాక్ష్యంగా కాకినాడ ఫుడ్ సేఫ్టీ కార్యాలయం నిలుస్తోంది. స్థానిక ఆహార నియంత్రణ అధికారి కార్యాలయంలో సహాయ ఆహార నియంత్రణ అధికారిగా పనిచేసిన బి. శ్రీనివాస్ సాధారణ బదిలీలో భాగంగా వేరే ప్రాంతానికి వెళ్లడం జరిగింది. ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన నందాజీ పేరును మాత్రం సమాచార హక్కు చట్టం బోర్డులో మార్పు చేయకపోవడం ఇక్కడున్న ఫుడ్ సేఫ్టీ కార్యాలయం సిబ్బంది నిర్లక్ష్యం తెలియచేస్తోంది. అదే కాకుండా ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసిన అదే దుస్థితి నెలకొంటుంది. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తు వీడి దరఖాస్తుదారులు కోరిన ప్రకారం సమాచారం అందించాలని, సమాచార చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు జీవితానికి నమ్మకం కూటమి ప్రభుత్వం

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు.**




కాకినాడ నవంబర్ 19 (నిజం ప్రతినిధి)వైసిపి ప్రభుత్వం వంచనలతో మోసపోయిన రైతుకు కూటమి ప్రభుత్వం నిజమైన భరోసా కల్పిస్తుందన్ని, సూపర్ సిక్స్ లో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చి నేడు రెండవ విడత నిధులను రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారుస్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం నందు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం రెండో విడత నిధులు జమ కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కొండబాబు రైతులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జగన్ వంచనలతో రైతులు మోసపోయారని, నేడు కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని, సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చేందుకు 2025 ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా ప్రతి రైతుకు కేంద్రం మాట 2 వేలు రాష్ట్ర వాటా 5 వేలు కలిపి మొత్తం 7,000 వేలు రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని, నేడు రెండో విడతగా మరో 7,000 వేల రూపాయలు రైతులు ఖాతాలో వేయడం జరిగిందని, రైతులు సంక్షేమం నిజమైన అర్థంలో కాపాడే పథకం అన్నదాత సుఖీభవ అని, పీఎం కిసాన్ తో కలిపి ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని, గత ప్రభుత్వంలో పేరుకు మాత్రమే ఇచ్చిన భరోసా కాకుండా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకొని ఒక్కొక్కరికి తగిన విధంగా న్యాయం చేస్తూ ముందుకు సాగుతుందని, నేడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు కడప జిల్లా కమలాపురం నియోజవర్గం నుండి ఈ పథకాన్ని ప్రారంభించి రైతులు ఖాతాలో నిధులు జమ చేశారని, గత ప్రభుత్వ పాలనలో ఉన్న లోపాలను కూటమి ప్రభుత్వం సమూలంగా సరిచేసి అర్హులైన ప్రతి రైతుకు పథకం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, అర్హత ఉన్న ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదు అనేది కూటమి ప్రభుత్వ సంకల్పమని, ఇది రైతు శ్రేయస్సు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జితేంద్ర, కూటమి శ్రేణులు మల్లిపూడి వీరు, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, బడేటి దేవి, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, నల్లూరి శ్రీనివాస్, మల్లాడి గంగాధరం, పురుషోత్తం, పల్లా సురేష్, నేమాని సత్యనారాయణ, మేడిశెట్టి బుజ్జి, జొన్నాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ ఆర్ నూతన నిధులతో భవన నిర్మాణాలు



కాకినాడ నవంబర్ 19 (నిజం ప్రతినిధి):కాకినాడ రూరల్ రమణయ్యపేట పంచాయతీ ఏ పి ఎస్ పి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పి ఎం నిధులు, కోరమండల్ సిఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మించిన నూతన భవనము, కంప్యూటర్ ల్యాబ్ లను, ఆట స్థలాలను ప్రారంభించిన కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మ, రూరల్ ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు కూటమి నాయకులు మాజీ మంత్రి వర్యులు చిక్కల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, రంబాల వెంకటేశ్వరరావు, చప్పుడి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా , స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ చేయాలి -ప్రజా సంఘాల డిమాండ్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్ 19..నిజం చెపుతాం న్యూస్.. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి టైగర్‌జోన్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తూ పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వి. భీమశంకరం, ఐఎఫ్టీయూ నాయకులు చింతా రాజారెడ్డి తదితరులు ఘాటుగా స్పందించారు.బుధవారం వారు రామచంద్రపురంలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు.భద్రతా బలగాలు ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని ప్రకటించినా, ఇది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అని వారు ఆరోపించారు.ఆపరేషన్ కగార్ ప్రారంభమైన నాటి నుంచి జరిగిన 80కి పైగా ఎన్‌కౌంటర్లు అన్నీ కూడా బూటకపు కథలేనని, అదే రీతిలో హిడ్మా సహా మరికొందరిని ముందుగానే అదుపులోకి తీసుకొని దఫదఫాలుగా చిత్రహింసలకు గురిచేసి తరువాత ఎన్‌కౌంటర్‌గా చూపుతున్నారని విమర్శించారు. రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం హిడ్మా తల్లిని కలసి ‘తన కొడుకుని లొంగిపో’ అని చెప్పించి, మరో వైపు అతడిని బంధీగా మార్చి, తీవ్రమైన హింసలకు గురిచేసి కాల్చిచంపిన ఫోటోలు బయటకు రావడం ఘోర అన్యాయం, క్రూరత్వం అని నాయకులు మండిపడ్డారు.గతంలో కూడా ఇదే మారేడుమిల్లిలో గాజర్ల రవి, అరుణ, అంజులను ఇలాగే బంధించి, చిత్రహింసలు పెట్టి, ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చిచంపిన దాఖలాలు ఉన్నాయన్నారు. హిడ్మా ఫోటోలను చూసినా, ఇది సరిగ్గా అదే తరహా సంఘటన అని తేలిపోతుందని వారు పేర్కొన్నారు.ఇంకా 15 మంది వరకు పోలీసుల అదుపులో ఉన్నారు అనే సమాచారం వస్తోందని, అదే విధంగా విజయవాడ, కాకినాడ జిల్లాలో పట్టుకున్న వారికి ఏ విధమైన ప్రమాదం కలగకుండా వెంటనే కోర్టులో హాజరు పరచి వారి జీవించే హక్కును రక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.బూటకపు ఎన్‌కౌంటర్లతో సమస్యలు పరిష్కారం కావు. ప్రభుత్వ ఈ హత్యలను నిలిపివేయాలి. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేసారు.

# ప్రకృతిని కాపాడే గొప్ప మార్గం.. మొక్కలు నాటడమే-వాసంశెట్టి సత్యం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో, నవంబర్ 19 నిజం చెపుతాం న్యూస్.. ప్రకృతిని కాపాడే గొప్ప వరం మొక్కలు నాటడమేనని.. నాటిన ప్రతి మొక్క భవిష్యత్తులో మనకు నీడ.. ఆక్సిజన్ అందించి మనకు ప్రాణ రక్షణగా నిలుస్తాయని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, కూటమి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక రత్నంపేట స్కూల్ దగ్గర, లెప్రసి కాలనీ సమీపంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ..ఒక చెట్టు లక్షల ప్రాణాలకు శ్వాస అందిస్తుందని, చెట్లు పెంచడం ద్వారా భూతాపం తగ్గించవచ్చన్నారు. పచ్చదనం, పరిశుభ్రత క్రమశిక్షణ ద్వారా పట్టణ సుందరీకరణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 4 లక్షల రూపాయలు మంజూరయ్య అని, అ నిధుల ద్వారా రామచంద్రపురం పట్టణంలో హరితవనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్కే పిపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




కాకినాడ, నవంబర్ 19 (నిజం ప్రతినిధి): జిల్లా కేంద్ర గ్రంధాలయం – కాకినాడలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు సందర్భంగా బుధవారం 6 వ రోజు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం మరియు మహిళా సాధికారతపై చర్చ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా శాసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగినది. ముందుగా స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిదులుగా రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ ఏ వి ఎస్ సుబ్బలక్ష్మి, రిటైర్డ్ హిందీ పండిట్ గొల్లపల్లి లక్ష్మీ కుమారి, డి ఆర్ డి ఏ శిక్షణా నిపుణులు శ్రీమతి ఎం.సత్యబాల మరియు సభా నిర్వాహకులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి(ఎఫ్.ఎ.సి) ఆర్. సి హె వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగినది.శాసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మహిళలను శిక్షణ ఇచ్చి, విద్యతో, నైపుణ్యాలతో, ఆర్థిక స్వాతంత్ర్యంతో బలపరిస్తేఒక కుటుంబం కాదు, మొత్తం సమాజం అభివృద్ధి చెందుతుంది. ఒక మహిళ విద్యావంతురాలైతే, ఒక తరానికి విద్య లభిస్తుంది. ఒక మహిళకు అవకాశమిస్తే, సమాజం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వం కూడా వివిధ పథకాల ద్వారా మహిళల సాధికారతకు దోహదపడుతోందిఉద్యోగాలు, రక్షణ చట్టాలు, స్వయం సహాయక సంఘాలు, ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు మొదలైన ఉపాది అవకాశాలు కల్పిస్తుందని. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి(ఎఫ్ ఏ సి)సిహెచ్ వెంకటరావు గారు, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంధాల అధికారి ఇన్ ఛార్జ్ కె.కిషోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది ఏ.వీ.ఎస్ నాగేంద్ర కుమార్, ఎన్ వి ఎస్ ఫణీంద్ర కుమార్,టి.వీర్రాజు, జి. దుర్గా ప్రసాద్, వి. అరుణ కార్యాలయ సిబ్బంది ఎస్.రాజు, టి. సాయి వెంకట్రావు మరియు ఉపాధ్యాయులు, స్థానిక పి. ఆర్.కళాశాల విద్యార్థునులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# పేరూరులో అటల్ ల్యాబ్ ఇంచార్జ్‌లకు ప్రత్యేక వర్క్ షాప్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అమలాపురం)చల్లా శ్రీనివాస్..జిల్లా బ్యూరో...నవంబర్ 19..నిజం చెపుతాం న్యూస్... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గల 43 ప్రభుత్వ అటల్ టింకరింగ్ ల్యాబ్లను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో, అటల్ ల్యాబ్ ఇన్‌చార్జ్‌లకు ప్రత్యేక వర్క్‌షాప్‌ను బుధవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, పేరూరులో ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్.కే. సలీం భాషా ప్రారంభించారు. పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వినూత్న ఆలోచనగా, సాల్ట్ వాటర్‌ను కండక్టర్‌గా ఉపయోగించిన లైటింగ్ ల్యాంప్‌తో ప్రారంభోత్సవ దీపప్రజ్వలన నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమంలో భాగంగా అటల్ ల్యాబ్ నిర్వహణలో కీలకమైన అంశాలపై శిక్షణ అందించారు.అటల్ ల్యాబ్ రికార్డులలో సరిగా నమోదు చేసే విధానం,ఎటిఎల్ క్యాలెండర్‌ను పాఠశాలల్లో ఉపయోగించే విధానం,3డి ప్రింటర్ సాయంతో ఒక ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దశలు,విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనాభివృద్ధికి అటల్ ల్యాబ్స్ పాత్రపై శిక్షణ కార్యక్రమం జరిగిందని, కార్యక్రమ సమన్వయకర్త జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. రాష్ట్ర అటల్ ల్యాబ్ కోఆర్డినేటర్ హేమ, శిక్షకులు అనిల్, స్వాతి అటల్ హబ్ నోడల్ ఆఫీసర్ పావనితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయ కుమారి, పలువురు ఉపాధ్యాయులు,అటల్ ల్యాబ్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ-%పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమం పందలపాక గ్రామంలో ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



బిక్కవోలు నవంబర్19(నిజం చెపుతాం న్యూస్)బిక్కవోలు మండలం,పందలపాక:రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ,పీఎం కిషన్ రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని పందలపాక గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన 24,591 మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ.16 కోట్ల 59 లక్షల 17 వేల రూపాయలు జమ చేసినట్టు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, అనపర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో,కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తమిళనాడులోని కోయంబత్తూర్‌లో, ముఖ్యమంత్రి కడప జిల్లా కమలాపురం నుండి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు పందలపాకలో కూడా ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,750 కోట్లు జమయ్యాయని చెప్పారు.రెండు విడతలుగా ఇప్పటివరకు రూ.639 కోట్ల విడుదల కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భారీ స్థాయిలో రైతు సంక్షేమంపై దృష్టి పెట్టాయని ఆయన పేర్కొన్నారు.సూపర్ సిక్స్ హామీకి అనుగుణంగారైతులకు హామీ చేసినట్టు ప్రతి ఏడాది 20 వేల రూపాయలు అందిస్తున్నామని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ₹14,000, కేంద్ర ప్రభుత్వం ₹6,000 ఇస్తోందని వివరించారు.మునుపటి పాలనలో 'రైతు భరోసా' పేరుతో ₹15,000 ఇస్తామని చెప్పి, కేంద్ర సహాయంతో కేవలం ₹13,500 మాత్రమే ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహంపురుగు మందులు, ఎరువుల వినియోగం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కృషి యోజన %-% వికాస్ యోజన, నానో ఫర్టిలైజర్ వంటి పథకాలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు.35 వేల కోట్లతో వికసిత్ కృషి సంకల్ప అభియాన్,వ్యవసాయాభివృద్ధికి భారీగా నిధులు సమకూర్చి రైతులకు భరోసా కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం పునాదులు వేస్తోందని చెప్పారు.పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలోఅనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించిన స్థానిక శాసన సభ్యులు





భూదాన్ పోచంపల్లి,నవంబర్19,(నిజం చెపుతాం):- పోచంపల్లి మండలంలోని పెద్దగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని స్థానిక శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ రోజు ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన భవన ప్రారంభం అనంతరం ఆయన మాట్లాడుతూ.. గౌడ సంఘం భవనం సామాజిక ఐక్యతకు, సమాజ సేవకు ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి సమాజం అభివృద్ధి చెందాలంటే, వారి మధ్య సమన్వయం, ఐక్యత చాలా ముఖ్యం. ఈ భవనం కేవలం నాలుగు గోడల నిర్మాణం కాదు, గౌడ సోదరసోదరీమణులంతా కలిసి తమ సమస్యలను చర్చించుకోవడానికి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఒక కేంద్రంగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వం ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కాసుల మల్లేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..

# నేతాజీ సేవాసమితి ఘనంగా మొదటి వార్షికోత్సవం





మహబూబాబాద్, 19,నవంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) 19 నవంబర్ 2025న ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి మరియు నేతాజీ సేవా సమితి ప్రథమ వార్షికోత్సవం, డోర్నకల్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా పాఠశాలలో ఉన్నటువంటి మహిళ ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి ,సరిత, ఎలిజబెత్, అక్సా లకు సన్మానము,మరియు 14 మంది బాలికలకు ప్రశంసా పత్రాలు అందజేసారు నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి గారు 19 నవంబర్ 1828 న వారణాసిలో జన్మించారని, చిన్నప్పుడు ఆమె యొక్క పేరు మణికర్ణిక అని ఆమె ఝాన్సీ రాజైన గంగాధర్ రావుని వివాహం చేసుకున్న తర్వాత లక్ష్మీబాయి గా పిలవబడిందని తర్వాత క్రమంలో ఆమె ఝాన్సీ రాజ్యానికి మహారాణి అయిందని అందుకే ఝాన్సీ లక్ష్మీబాయి గా పేరుపొందిందని తెలియజేశారు.1857 సిపాయిల తిరుగుబాటులో ముఖ్యపాత్ర వహించి బ్రిటిష్ వాళ్లని గడగడలాడించిన వీర వనిత అని , మాట్లాడుతూ ఎందరో వీరవనితలకు ఆదర్శప్రాయంమణికర్ణిక అని, మహిళామూర్తులు అందరూ ఝాన్సీ లక్ష్మీబాయి గారిని ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ముందుకు పోవాలని సందేశం ఇచ్చారు డోర్నకల్ పట్టణ కౌన్సిలర్ మౌనిక జైన్ మాట్లాడుతూ బాలికలందరూ అన్ని రంగాల్లో ముందుండాలని దేశ సేవకు తమ వంతు కృషి చేయాలని ధైర్యం సాహసం సేవ లక్ష్యంగా బాలికలు ముందుండాలని ఉపన్యసించారు కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కుర్యావుల గంగాధర్ గౌడ్, డోర్నకల్ ప్రముఖ వ్యాపారవేత్త సునీల్ పాట్ని, సరళ జైన్ భవిత జెన్ మమతా జైన్ భారతి జైన్ సుమారు 100 వందమంది బాలికలు పాల్గొన్నారు.నా

# ఉదండాపూర్ పై కేబినెట్లో చర్చించాలి..

## - ముఖ్యమంత్రిని కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి. ఉదండాపూర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన ఫైలును రాబోయే కేబినెట్ మీటింగ్ లో పెట్టి ఆమోదించాలని సీఎంను కోరిన అనిరుధ్ రెడ్డి.ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత కొంత మంది ఇంటి నిర్మాణానికి పునాదులు వేసుకోగా అవి ఇందిరమ్మ యాప్ లో అప్ లోడ్ కాకపోవడం వల్ల వారికి బిల్లులు ఆగిపోయాయని, ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారి వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ఇందిరమ్మ యాప్ లో ఉన్న సాంకేతిక సమస్యలు తొలగించి ఆ బిల్లులను సత్వరమే క్లియర్ చేయాలని..రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో తన తాత దేశ్ ముఖ్ పేరిట ఉన్న భూమిని రైతుల పేరిట మార్చడానికి ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపారని, వాటిపై వెంటనే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని అక్కడే ఉన్న రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి గారిని కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.ఈ విషయంగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి.

# కోతుల భారీ నుండి ప్రజలను , పంట పొలాలను కాపాడాలి






## ౦ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 19(నిజం చెపుతాం)కోతుల భారీ నుండి ప్రజలను,పంట పొలాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.బుధవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...రోజురోజుకు గ్రామాలలో కోతల సంతతి పెరిగి ప్రజలు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోతుల మూలంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా చిన్నాభిన్నమవుతుందని అన్నారు. గ్రామంలో ఇండ్ల మధ్యన ఖాళీ స్థలాలలో కూరగాయలు, పూల మొక్కలు, పండ్ల చెట్లు పెంచుకునే వారని కోతులు బెడద పెరిగినంక మొక్కలకు, చెట్లకు, పండ్ల తోటలకు రక్షణ లేదని వాటిని పెంచిన కోతులు మొత్తం కూడా ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. ఇండ్లల్లో ఉండే గృహినిలపైన,ముసలి వారి పైన స్కూలుకు వెళ్లే విద్యార్థుల పైన కోతులు దాడి చేసి కరిచి గాయపరుస్తున్నాయని అన్నారు. పంట పోలాలు కూడా కోతుల వల్ల నాశనమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. అడవులలో ఉండే కోతులు గ్రామాలలో చొరబడి అన్ని రకాల ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఎప్పటికైనా ప్రభుత్వం కోతుల నివారణకు తగు చర్యలు చేపట్టాలని అడవుల్లోకి కోతులను పంపించి వాటికి సరైన ఆహారము,నీళ్లను అడవులలో ఏర్పాటుచేసి ప్రజలను కోతుల బాధ నుండి విముక్తి చేసి తగిన రక్షణ కల్పించాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లేపల్లి కుమార్,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్,సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,నాయకులు యండి.జహంగీర్,బొల్లెపల్లి స్వామి,కడారి కృష్ణ,పిట్టల వెంకటేష్, బోయిపల్లి దామోదర్ రెడ్డి,నీలం వెంకటేష్,రాయపురం రాములు,ఏదునూరి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



## - వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం)భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ గారు దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు.హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు.ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు.ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19 (నిజం చెపుతాం)ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ... భారతదేశ కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహా నాయకురాలు, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ గారిని పేర్కొన్నారు.గరీబి హటావో నినాదంతో పేదలకు కనీస అవసరాలైన రోటి, కపడా, మఖాన్ కల్పించి, రాజ భరణాలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరాగాంధీ గారికే దక్కిందన్నారు.ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివని, ఆమె ఆశయాల సాధన కోసం ప్రతీ పౌరుడు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. ఓబేదుల్లా కొత్వాల్ ,మాజీ టీటీడీ బోర్డు మెంబర్స్ శ్రీ జీవన్ రెడ్డి,లక్ష్మణ్ యాదవ్ ,మల్లు నర్సింహా రెడ్డి, బెక్కరి అనిత, వినోద్ కుమార్, మిథున్ రెడ్డి గారు, సిరాజ్ ఖాద్రి,ఎన్పీ వెంకటేష్, ఎమ్. సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సహా పలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు పరుచుకోవాలి



## - శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం)విద్యార్థులు పుస్తక పఠనం చేయడం వలన జ్ఞానాన్ని మరియు సమయస్ఫూర్తిని పెంపొందించుకోవచ్చు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అన్నారు. వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు ఆర్టికల్ (14), ఆర్టికల్ (19) మరియు ఆర్టికల్ (21) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా మహిళలకు, చిన్నపిల్లలకు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు మరియు మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, సైబర్ క్రైమ్స్ మరియు డ్రగ్ అబ్యూస్ గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమాలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, న్యాయవాది చందు నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి పేరు మార్చుకోవడం సిగ్గుచేటు

- బిఆర్ఎస్ లో తేలు కుట్టిన దొంగలు
- అవినీతి పరుల పేర్లను బయటపెట్టిన కల్వకుంట్ల కవిత
- నోరు మెదుపని అవినీతి తిమింగలాలు
- జీవోలు సరే మరి నిధులు ఎందుకు కేటాయించలేదు
- వనపర్తి లో రెండేళ్ల అభివృద్ధి పనులపై శ్వేతా పత్రంకు మేము సిద్ధం
- పదేళ్ల మీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రంతో చర్చకు రండి
- బహిరంగ సవాలు విసిరిన ఎమ్మెల్యే మేఘారెడ్డి






**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 19 (నిజం చెప్తాం)**

బిఆర్ఎస్ పార్టీలో పెద్దపెద్ద అవినీతి తిమింగలాలు ఉన్నాయని స్వయాన కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత పేర్లు బయటపెట్టిన ఇప్పటివరకు తేలు కుట్టిన దొంగల్లాగా ఏ ఒక్కరు కూడా నోరు మెదపలేదని అలాంటి అవినీతి తిమింగలాలు నేడు ప్రజల మధ్యన నీతులు వల్లించడం సిగ్గుచేటని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఉక్కు మహిళ, భారత దేశపు తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ గారు దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని ఆమె జయంతి సందర్భంగా మనందరం ఇందిరా గాంధీ గారి ఆశయ సాధనాల కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు నేడు కొందరు నాయకులు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగునీరు అందించామని గొప్పలు చెప్పుకుంటూ వారి పేర్లను మార్చుకోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు సముచిత స్థానం కల్పించి గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజాకవి గద్దర్, అందెశ్రీ లాంటి మహానుభావులకు ప్రభుత్వపరమైన గౌరవ మర్యాదలను అందిస్తూ వారి కీర్తిని నలు దిక్కుల చాటినా ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కళాకారులను కష్టాలకు గురిచేసి కేవలం ఆట బొమ్మలుగా మార్చారని ఆయన అన్నారు.నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి నిర్మించి ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ దేనిని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కంటోన్మెంట్ ఎన్నికలైన జూబ్లీహిల్స్ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపొని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బుల్డోజర్ పాలన జరుగుతుందని ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మొన్నటి ఎన్నికలు నిరూపించాయనీ ఎమ్మెల్యే తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళల ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం , రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, విద్యార్థులకు 42 శాతం మెస్ చార్జీలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు అండదండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాడు ఈ నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పనిచేస్తారని చెప్పానని నేటికీ అదే తరహాలో పనిచేస్తున్నానని ఎక్కడైనా ఏదైనా లోపం ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని ఎమ్మెల్యే




పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఏదైనా బంధు ప్రీతితో వేరే వాళ్లకు అవకాశం కలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారే తప్ప వారి వల్ల జరిగేదేమీ ఉండదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ పథకాల అమలులో అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని ఎక్కడైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ య్య, శంకర్ నాయక్, తిరుపతయ్య గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభ్యాసం పునాది నుండే..బలోపేతం కావాలి..

**-ఐటీడీఏ పీవో బి రాహుల్..**





చర్ల నవంబరు 19 (నిజం చెప్తాం) గిరిజన చిన్నారులకు విద్యాభ్యాసం పునాది నుండి బలోపేతం కావడానికి చిన్నారుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తుల సహకారం కూడా ఉంటే పిల్లలు విద్యాభ్యాసం సక్రమంగా జరగడమే కాకుండా చదువుకి వెళ్ళిన వారికి ఎటువంటి భయాందోళనలు లేకుండా మంచిగా చదివి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటారని ఉంటే పిల్లల విద్యాభ్యాసం సక్రమంగా జరగడమే కాక పై వారికి ఎటువంటి భయాందోళనలు లేకుండా మంచిగా చదివి వారి భవిష్యత్తును తీర్చి దిద్దుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు చర్ల మండలంలోని చింతగుప్ప గ్రామంలో గిరిజన చిన్నారుల కోసం 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన జిపిఎస్ పాఠశాల భవనాన్ని గ్రామస్తుల సమక్షంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ను ప్రవేశపెట్టడం వలన చాలావరకు చిన్నారులు అన్ని రకాల తెలుగు పదాలు మరియు గణితం ఇంగ్లీషుకు సంబంధించిన అంశాలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఈ చిన్నారులకు వారి విద్యకు సంబంధించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందించి మరింత బలపడే విధంగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాగే ప్రతి మారుమూల ప్రాంతంలో గిరిజన చిన్నారులు ఎవరైనా ఉంటే వారికి ఐటిడిఏ తరుపున జిపిఎస్ పాఠశాలలు ఏర్పాట్లు చేసి చదువుకునే విధంగా చూస్తామని, పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరూ పాఠశాలకు వెళ్లే విధంగా చూడాలని, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ప్రతి పాఠశాలలో చక్కటి విద్యతో పాటు సమయానుకూలంగా భోజనం దుస్తులు పుస్తకాలు అన్ని రకాల కాస్మోటిక్ చార్జీలు అందిస్తున్నామని, తల్లిదండ్రులు మాత్రం పిల్లలను నిర్లక్ష్యంగా ఇంట్లో ఉంచుకోకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని అన్నారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభ్యాసం కొరకు ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక వసతి సౌకర్యాలు కల్పించి వారికి కార్పొరేట్ స్థాయి విద్య అందించడానికి మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో నడపబడుతున్న పాఠశాలల్లో చక్కటి విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందిస్తున్నామని అన్నారు. గిరిజన పిల్లల విద్యాభ్యాసం బాలశిక్ష నుండే మెరుగుపడటానికి గ్రామస్తులు మరియు పిల్లల తల్లిదండ్రులు ఎంతో కృషి చేసి ఈ గ్రామంలో జిపిఎస్ పాఠశాల నిర్మాణానికి స్థల దాత కాకా ఈశ్వరి ఏ ఏ పీ సి చైర్మన్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నానని ఇలాగే ప్రతి గ్రామంలో విద్యకు దూరంగా ఉన్న గిరిజన పిల్లలను గుర్తించి వారిని తప్పనిసరిగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చేర్పించడానికి యువతీ యువకులు మరియు పిల్లల తల్లిదండ్రులు ముందుకు వస్తే పిల్లలు బాగా చదువుకొని వారి బంగారు భవిష్యత్తును బాగు చేసుకుంటారని అన్నారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభ్యాసం బలోపేతం చేయడానికి మా వంతు కృషిగా ఏ సాయం కావాలన్నా అందించడానికి ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఎమ్మెల్యే మరియు పిఓ కలిసి నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన అనంతరం పిల్లలతో కలిసి భోజనాలు చేశారుఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డి ఈ హరీష్,ఎంపీడీవో ఏదయ్య ఎమ్మార్వో శ్రీనివాసరావు ఎంఈఓ రామయ్య పెద్ద మెడిసిలేరు పి జి హెచ్ ఎం సామ్రాజ్యం గ్రామస్తులు కాక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో 108వ ఇందిరమ్మ జయంతి

భద్రాచలం నవంబర్ 19(నిజం చెప్తాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా భద్రాచలం స్థానిక బ్రిడ్జి సెంటర్లో గల ఇందిరాగాంధీ విగ్రహానికి భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే అలీమ్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ హరితవిప్లవం. పేదరిక నిర్మూలనకై ఎంతో కృషి చేసిన ఘనత ఆమెకే దక్కిందనిఇందిరమ్మ అంటే ఇప్పటికీ పేదల సంక్షేమసిద్ధాంతంఈప్రజాపాలనకు ఆమెస్ఫూర్తిదాయకం అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు యం డి ఆరీఫ్ భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్. పట్టణ అధ్యక్షులు ఎస్కే అలీమ్. ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసీం పాషా. ఉపాధ్యక్షులు మొహమ్మద్ అలీ.రియాజ్ .సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యమ్ డి బాబాజీ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం నవంబర్ 19(నిజం చెప్తాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్మగూడెం మండలం ములకపాడు మరియు కటాయిగూడెం మరియు ఆర్లగూడెం మరియు కాశీనగరం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రైతులు, మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.మాట్లాడుతూ రైతే రాజు అన్న నినాదంతో రైతు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు తీసుకొవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తెల్లం సీతమ్మ మరియు మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం మండలంలోఉన్న ప్రధానసమస్యలుపరిష్కరించాలి.

**-ఐటి డి ఎ రోడ్డు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలి...**
**- బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవోకి వినతిపత్రం సమర్పణ..**



భద్రాచలం నవంబర్ 19(నిజం చెప్తాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో ప్రధాన రహదారులపై నిత్యం వందలాదిగా వాహనాలు అలాగే ఇసుక లారీలు తిరగడం వల్ల రోడ్ల ధ్వంసంఅవుతున్నాయని, పట్టణంలోని ఐటిడిఏ రోడ్డు నిత్యం వేలాది వాహనాలు కళాశాల పాఠశాల విద్యార్థులు వెళ్లే ప్రధాన రహదారి గుంటల మయంగా మరి ప్రజలఇబ్బందులుపడుతున్నారని.. ఐటీడీఏ రోడ్డు తక్షణం మరమ్మతులు చేయాలని భద్రాచలం మండల పరిధిలోని గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించాలని మీద డిమాండ్ల పరిష్కారం కొరకు భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగ్గ నారాయణ,కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణ చంద్రరావు,సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్,అయినాల రామకృష్ణ నరసింహులు, బాసిపోయిన మోహన్ రావు, కొలిపాక శివ తదితరులు ఉన్నారు

# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు



**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

భద్రాచలం నవంబర్ 19(నిజంచెప్తాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖి మహిళా మండలి వనభోజనాల కార్యక్రమం పెద్ద ఎత్తున పామిలేరులో నిర్వహించడం జరిగినది. సఖి సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది సఖి మహిళా మండలివనభోజనాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి వనమ్మ తల్లికి పెట్టడం జరిగినది. అదేవిధంగా సఖి మహిళా మండలి సోదరీమణులు రకరకాల వంటలతో, పసందైన వంటకాలతో తమ రుచికరమైన రకరకాల స్వీట్స్ తో, బొబ్బట్లు, గారెలు, పులిహోర, చపాతీలు, పరోటా, జిలేబి, అటుకుల ఫలహారము, పూరీలు, బిరియాని, ఆలుగడ్డ కూర, పప్పు, పచ్చడి, పాయసం, బూరెలు చెప్పలేని రకరకాల వంటకాలతో, చాలా అద్భుతంగా చేసుకొని రావడం జరిగినది. వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.కార్తీక మాసం చివరి రోజున మహిళలు విడతల వారీగా పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగినది. ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మహిళలు ఇంటిదగ్గర పూజలు ముగించుకుని వనభోజనాల కార్యక్రమానికి హాజరు కావడం సఖి మహిళా మండలి యొక్క క్రమశిక్షణకు నిదర్శనంగా, చిత్తశుద్ధికి నిదర్శనంగా చెప్పవచ్చునుసఖి మహిళా మండలి సోదరీమణులు ఆటలతో, పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో చాలా సందడి చేస్తూ పామిలేరు వనభోజనాల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సఖి సోదరిమణులు జన్నా స్వర్ణలత, గైని లక్ష్మీబాయి, బత్తుల సుజాత, పెంట్యాల దీప్తి చౌదరి, చిలక బత్తిని పద్మ, పోడుతూరి రమాదేవి, సమ్మక్క, కుంజా రమాదేవి, కొమరం సత్యవతి, తుష్టి లక్ష్మి, భూక్యా హేమలత, షేక్ షాహిన్, పిల్లి సంధ్యారాజ్యలక్ష్మి, ఈశ్వరి, జమున, వసంత, నిర్మల, మిరియాల నాగమణి తదితర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రధాన రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయాలి...




### - ద్విచక్ర వాహనాలపై రాస్తారోకో.. బిఆర్ఎస్

చర్ల నవంబర్ 19 (నిజం చెపపుతాం) బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానె కృష్ణ ఆదే శాల మేరకు ప్రధాన రహదారులపై గుంతలను వెంటనే మరమ్మతులు చేయాలని బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలపై నినాదాలు చేశారు అనంతరం ఎంపీడీవోఈదయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఈసందర్భంగా మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని మండలాలో ఇసుక లారీల వలన ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి రోడ్లును పట్టించుకోకపోవడం వలన రోడ్లు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని. రోడ్డుపైకి వెళ్లాలంటేనే ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు ఇసుక లారీల వలన రోడ్లు పూర్తిగా పాడై అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఒక వంతు దుమ్ము దూళి తో ఊపిరి తిత్తులు పాడైపోతున్నాయి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్న పట్టించుకునే నాథుడే లేడు. ప్రజల పాణాల కన్నా ఇసుకరాంపుల కు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు ఇకనైనా రోడ్లపై గుంతల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు చేయని ఎడల ప్రజల పక్షాన పెద్ద ఎత్తునఉద్యమాలు చేపడతామని తెలియజేసారు స్పందించిన ఎంపీడీవో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు ఈ కార్యక్రమం లో పార్టీ కోక్ కన్వీనర్ అయినవోలు పవన్.సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ గొర్ల రాజబాబు జోగిరాజు దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు కాకి అనిల్ తూర్రం రవి కుమార్ గోరింట్ల వెంకటేశ్వరరావు అంబోజి సతీష్. మహిళా కార్యదర్శి చందమల్ల వాణి. మాజీ సర్పంచ్ కారం కన్నారావు కట్టం కన్నారావు సంతపురి సతీష్.కనుకు వీరభద్రం వంకాయల కృష్ణ పవన్ సాంబశివరావు చెన్నుమల్ల వంశి ఎడ్ల రాందాసు కుక్కడపు సాయి. కనితి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరగాంధీ జయంతి వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 19 నిజం చెపుతాం ఉప్పల్ లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి నవంబర్ 19 తెలంగాణ పత్రికవేడుకలు ఘనంగా జరిగాయి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఎం డి తోఫిక్ కంది ఆగి రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బిక్కుమల్ల అంజయ్య గుప్తాకృష్ణ రెడ్డి బజారు జగన్నాథ్ గౌడ్ లింగంపల్లి రామకృష్ణ లూకాస్ జలీల్ పాషా చిల్కానగర్ ఉప్పల్ రామంతాపూర్ హబ్సిగూడ నాచారం డివిజన్ అధ్యక్షులు మొల్కపల్లి రాజేష్ ముదిరాజ్ , ఎండీ రిఫిక్,బాకారం లక్ష్మణ్, శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ కుమార్ జలీల్ పాష,గణేష్ నాయక్ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఖాజా భాయ్ ప్యాట మురళి ముదిరాజ్,బొట్టు రాజేష్,పాశికంటి నాగరాజు,బొక్క సురేష్ ,సుంకు శేఖర్ రెడ్డి,సంధ్య రాణి,మంచాల రఘు,అలుగుల అనీల్ కుమార్,జనగాం రామకృష్ణ,వెంకటేష్ సేటు,జిత్తు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,పకీర్, బోడిగే మల్లేష్,అన్వార్ పాషా,ఆఫ్జాల్ భాయ్, అఫ్రోజ్,రాజన్న,రాజి రెడ్డి, నాగేశ్వర్ రావు, సుధాకర్, ముత్యాల బాబు, మిట్టు, నాగమల్లయ్య, కాశీం, అంబికా, సంధ్యా రాణి,గాయత్రి, శోభ, సత్తన్న,భాస్కర్,షాగా శ్రీధర్, కాశమల్ల శంకర్, అశోక్, చింటూ. ప్రశాంత్ రెడ్డి,వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర



ప్రసాద్ అజీజుద్దీన్ సాయికుమార్ బాబురావు సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్ ,అస్లం, తూర్పాటి జంగయ్య జగదీష్ శ్రవణ్ కుమార్ టైల శ్రీను బాలాజీ రాము గౌడ్ పల్లె రమేష్ రామ గౌడ్ శేఖర్ పిట్టల సాయిలు అమరేశ్వరి గీత విజయ శోభ బండారి జజ్యోతి గారు,సాయిలు, రాముగౌడ్, సురేందర్,శేఖర్,తుంగ తిరుపతి, సంతోష్ రెడ్డి, క్రాంతి కిషోర్ రావేందర్ రెడ్డి, ఖాయం భాయ్,మహేష్ యాదవ్,రాఘవేంద్ర ప్రసాద్,ఎం డి జావీద్,సాయి,లక్ష్మి నారాయణ వి మహేష్ యాదవ్,క్రాంతి,చందు నాయక్,షరఫుద్దీన్ మోహమ్మద్, ఆజీమ్,మోహమ్మద్ యూసుఫ్,నర్సింగ్ రావు,,చలక నరేష్,మధుసూదన్ చారి,బాలరాజు,వెంకట్ రెడ్డి,అనిత,సోమ్ బాలమణి,రేణుక, సుశీలమ్మ, అశ్విని, నాని చిన్ని,భారత్అమ్మ,లీలావతిడివిజన్ యూత్, కాంగ్రెస్ ,ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్ ఎస్ .సి . సెల్ ,బి.సి. సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

### - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

పాలేరు, ముదిగొండ. నవంబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్ )19-11-2025 న ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో శ్రీ ఉషోదయ గ్రామ సమాఖ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, సన్న రకం ధాన్యానికి 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోన సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు.




# సప్త ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ డి. ఓం ప్రకాష్

సంగారెడ్డ్ నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 19 (నిజం చెపుతాం) నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోనినాగల్గిద్దా మండలంలోని తన స్వగ్రామం ఉటపల్లిలో వారం రోజుల పాటు నిర్వహించిన అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సామాజిక సేవకర్త డాక్టర్ డి. ఓం ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ గురువు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 20 సంవత్సరాలుగా నిరంతరంగా ఈ పూజా కార్యక్రమాలు కొనసాగుతుండటం ప్రత్యేకత. భక్తులతో ఆలయం కిటకిటలాడిన దృశ్యం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో ప్రకాష్ స్వామి, రవీందర్, అశోక్ తదితరులు కూడా పాల్గొన్నారు.




# వెలుగు గుట్ట దేవాలయములో గిరిప్రదక్షిణ




### - స్వామివారి ఊరేగింపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 19 నిజం చెబుతాం కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము, వెలుగు గుట్ట, ఉప్పల్ నందు అంగరంగ వైభవంగా స్వామి వార్ల ఊరేగింపు, గిరి ప్రదక్షిణ ఎంతో కన్నుల పండుగగా, ఆద్యంతం శివ నామస్మరణతో కోలాహలంగా కొనసాగింది ఇట్టి వేడుకలో భక్తులందరూ శివ భక్తితో తన్మయమునకు లోనైనారు.

# స్వర్గీయ భారత రత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఘనంగా జయంతి వేడుకలు.

పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్ )19-11-2025న బుధవారం భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ108 వ జయంతిని పురస్కరించుకొని నేలకొండపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ పుట్టినరోజు కార్యక్రమాన్ని పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచి మామిడి వెంకన్న, మాజీ సర్పంచి వంగవీటి నాగేశ్వరరావు, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి మల్ల బాబు రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుడి బోయిన వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, పిఎసిఎస్ చైర్మన్ గూడవల్లి రామబ్రహ్మం, మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి శేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ మైసా శంకర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్.కె శుభాన్, రాయపూడి నారాయణరావు, మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు కుక్కల నరేష్, చైర్మన్ అయితేనబోయిన శీను, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మామిడి కృష్ణ, కార్యదర్శి కొండ ఉపేందర్, కొండ బాల రాంబాబు, అనంత సత్యనారాయణ, చెరుకు రంగయ్య, మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి, మేకపోతుల





సురేష్, చిలకల సీతారావమ్మ, సీతారాం సింగ్, కోడి రెక్కల వినోదు, సామల కోటేశ్వరరావు, తోట వాసు, కడియాల నరేష్, మరియు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థినిల ఝాన్సీరాణులు వేషధారణ



### - సాహసానికి సంకేతం వీరనారి లక్ష్మీబాయి జీవితం

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 19 ( నిజం చెపుతాం)వీరనారి లక్ష్మీబాయి జయంతి సందర్భంగా జాజాపూర్ ఉన్నత పాఠశాలలో 55 మంది బాలికలు వీరనారి వేషధారణ ధరించి మణికర్ణిక నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడి బ్రిటిష్ వారిని గడగడలాడించి అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఝాన్సీరాణి లక్ష్మీబాయి జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. పిల్లల్లో ధైర్య సాహసాలు నింపడం కోసమే ఝాన్సీ రాణి వేషధారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. బాల బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో, ధైర్యంతో ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈ మధుసూదన్ భాను ప్రకాష్ మంగళ శ్రీదేవి పి శిరీష టీ నిర్మల శశిరేఖ ఏ ప్రతాప్ నర్సింలు రఘురామేశ్వర్ రెడ్డి మాణిక్యప్ప మరియు వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వరం పీఎం శ్రీ పథకం




### - బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వైఎస్ఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 19 నిజం చెబుతాం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కలలుగంటున్న వికసిత్ భారత్ 2047 లో భాగంగా దేశాన్ని సమూలంగా అభివృద్ధి చెందే అంశంలో భాగంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన కోసం తెచ్చిన గొప్ప వరం పీఎం శ్రీ కితాబిచ్చిన సుదర్శన్ రెడ్డి బుధవారం ఆయన ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు సంవత్సరానికి 50 లక్షల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను రెండు కోట్ల రూపాయలతో అధునాతనమైన సైన్సు మరియు కెమిస్ట్రీ ల్యాబ్ లు, గ్రంథాలయాలు, ఫర్నిచర్, సీసీ కెమెరాలు వంటి అనేక సదుపాయాల కల్పన కోసం ఈ యొక్క నిధులను కేటాయించడం జరిగిందని కావున ఇట్టి సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు వికసిత్ భారత్ కొరకు సైనికులుగా ముందుకు రావాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది

# విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చెసుకోండి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 19 ( నిజం చెపుతాం) విద్యార్థులు చదువు తోపాటు గ్రంథాలయాన్ని సద్వినియో గం చేసుకోవాలని నారాయణపేట గ్రంథాలయ కార్యదర్శి ఎం.ప్రతాప్ అన్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు దేశ విదేశ విషయాలు తెలుసు కోనేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. గ్రంథాలయ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా గ్రంథాలశాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోపట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలలో 150మంది విద్యార్థులు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రెరియన్ శిల్ప, రామ్మోహన్ సిబ్బంది రఘు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నివాళులు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 19 నిజం చెపుతాం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేశ్‌కుమార్ షేట్కార్ గారి స్వగృహంలో, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు శ్రీ నాగేష్ షేట్కార్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరా గాంధీ ఫొటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగేష్ షేట్కార్ మాట్లాడుతూ"ఇందిరా గాంధీ గారు భారత రాజకీయాలలో అపూర్వమైన నాయకత్వం కనబరిచారు. దేశ అభివృద్ధి, జాతీయ ఐక్యత కోసం ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆమె చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుంది.



గ్రామీణ ప్రజల అభ్యున్నతే మా పార్టీ ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంతో గాయపడిన అమ్మాయిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 19 నిజం చెపుతాం నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సాయిలు గారి కూతురు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు మల్గొండ, సత్తయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.



# ఇందిరగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**- పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 19 నిజం చెపుతాంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి స్వగృహంలో బుధవారం రోజు భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళా,మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా దేశానికి ఎనలేని సేవలందించారు భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ అని ఎమ్మెల్యే అన్నారు.దేశం లో గారిబి హటావో నినాదం తో దేశంలో బడుగుబలహీన వర్గాల ప్రజలకు అందరూ ఆర్థికంగా ఎదగాలని ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు భారతదేశ రక్షణ రంగాన్ని అభివృద్ధి చేసిన మొదటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ , ఎస్సి,ఎస్టి ల ప్రజలకు ప్రతి ఒక్కరికీ



భూమిని అసైన్డ్ భూములను భూస్వాములను నుండి తీసుకొని పేద ప్రజలకు పంచిన చరిత్ర ఇందిరా గాంధీ గారిదని వారు అన్నారుఅలాగే ఇప్పుడు మనం అందరం అనుకుంటాం బ్యాంకు లోన్ లు కానీ రుణమాఫీ వంటివి తెచ్చింది ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు రుణాలు ఇప్పించింది ఇందిరా గాంధీ గారని ఎమ్మెల్యే గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన 2024-25



**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

**- షేట్కర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివాని షేట్కర్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 19 నిజం చెపుతాం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఇ తక్షిల పాఠశాలలో బుధవారం రోజు నారాయణఖేడ్ నియోజకవర్గ చరిత్రలోనే ఎప్పుడూ నిర్వహించనీ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన 2024-25 ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి ప్రత్యేక చొరవతో జిల్లా విద్యాధికారుల సాహకారంతో ఖేడ్ లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించిగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ,షేట్కర్ చారిటేబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ శివాని షేట్కర్ అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించి విద్యార్థులతో మాట్లాడుతూ వారు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శన గురించి విద్యార్థులతో మాట్లాడుతూ వటి యొక్క ఉపయోగాలను విద్యార్థులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ ఖేడ్ మండలలకు సంబంధించిన ఎంఈఓ లు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ముఖ్య నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# లాకప్ డెత్ మృతి పై ఉద్రిక్తత వాతావరణంలో నిరసన ర్యాలీ

కోదాడ,నవంబర్19( నిజం చెపుతాం) కోదాడ పట్టణములోని గాంధీనగర్ లో లాక్అప్ డెత్ తో మృతి చెందిన కర్ల రాజేష్ నిరసన ర్యాలీ లో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే ఈనెల 15న హుజూర్నగర్ సబ్ జైల్లో అస్వస్థత గురై మృతి చెందిన కర్ల రాజేష్ మృతదేహంతో ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో బాధితులు ర్యాలీ నిర్వహించారు. వీరిని పోలీసులు అడ్డగించడంతో ఉద్రిక్తత నెలకొంది. రాజేష్ మృతికి కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి 50 లక్షల పరిహారంతో పాటు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కోదాడ టౌన్ సీఐ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. ఓ క్రమంలో బాధితులకు సీఐ శివశంకర్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అంత్యక్రియలకు దూరంగా ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# 21వ విడత పీ.ఎం.కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం

గరిడేపల్లి నవంబర్ 19 (నిజం చెపుతాం) శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి లో బుధవారం రోజు 21 వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన యొక్క పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా కె.వి.కె లో గౌరవనీయ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం జరిగినట్లు సినియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జ్ డి. నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. నరేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోయంబత్తూరులో కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం -కిసాన్) పథకం యొక్క పీఎం కిసాన్ 21 వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. దేశంలోని 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18,000 వేల కోట్లు జమ చేశారు. తదుపరి భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని, కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారనీ అన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంట పై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానం లో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు మరియు రైతులు ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే



శాస్త్రవేత్తలు మాట్లాడుతూ కె.వి.కె లో జరిగే వివిధ కార్యక్రమాల గురించి, రైతులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాల గురించి కెవికెలో అందుబాటులో ఉండే వివిధ ఉత్పత్తులైన జీవన ఎరువులు, విత్తనాలు, కూరగాయల నారు, పండ్ల మొక్కలు, వర్మికంపోస్ట్, అజోల్లా గురించి తెలియజేశారు. రైతులు హానికరమైన పురుగుమందులు మరియు ఎరువులను వాడకుండా సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు సి. హేచ్.నరేష్, ఎ.కిరణ్, డి.ఆదర్శ్, పి అక్షిత్. ఎన్. సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఎ.నరేష్, ఇఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు, క్రిభ్కో మేనేజర్, రైతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

నాగారం నవంబర్ 19. నిజం చెపుతాంమత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.బుధవారం నాగారం పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో చేప పిల్లలు విడిచి పెట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో చేపల వనరులు మెరుగు పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే 100% రాయితీని ముదిరాజులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్ద చెరువులో లక్ష అరవై వేల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది అని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగుల్ నాయక్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, ఎమ్మార్వో హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో భీమ్ సింగ్, ఏవో కృష్ణ కాంత్, నాయకులు ఆకుల బుచ్చిబాబు, తోడుసు లింగయ్య,



ఎల్సోజు నరేష్,కన్నెబోయిన వెంకట బిక్షం, కడియం పరమేశ్వర్, పానుగంటి నరసింహారెడ్డి, ఎర్ర యాదగిరి, ఎలమ కంటి సోమన్న, బైరబోయిన మహారాజ్, ముకుందరెడ్డి, సైదులు మంగదుడ్ల దశరథ, వలి, పరుశరాములు, లాక వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- యల్క సోమయ్య గౌడ్.**

హుజూర్ నగర్ నవంబర్ 19 నిజం చెపుతాం న్యూస్రాష్ట్ర ఐక్య భవన నిర్మాణ కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే నవంబర్ 28న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, డిసెంబర్ 5న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరగనున్న ధర్నాలకు మద్దతుగా, హుజూర్నగర్ నియోజకవర్గంలో కార్మికులు భారీ బైక్ ర్యాలీ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ) రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎెల్ఫేర్ బోర్డు నిధులను 346 కోట్లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చారని, ఆఫీసుల సుందరీకరణ ఫర్నిచర్ ఇతర అవసరాల పేరుతో బోర్డు నిధులను దారి మళ్లించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సెస్సు పగడ్బందీగా వసూలు చేసి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల బోర్డు నుండి వెలువడిన జీఓ నెంబర్ 12ను సవరించి ప్రమాద మరణానికి ₹10 లక్షలు, సహజ మరణానికి ₹5 లక్షలు, కార్మికుల పిల్లల పెళ్లి, ప్రసవం వంటి సందర్భాలకు ఒక్కో సాయంగా ₹1 లక్ష అందించలని, నిధులన్నీ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కాకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని , కార్మికులకు ప్రయోజనం



లేని %జూజ% సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, 60 ఏళ్లు నిండిన ప్రతి నిర్మాణ కార్మికుడికి ₹9,000 పెన్షన్ అమలు చేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి ప్రసాద్, బండి భాస్కర్, సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జంజనం కోటేశ్వరరావు, ధనావత్ నెహ్రూ, షేక్ నాగుల్ మేరా షేక్ ముస్తఫా, పల్లపు రామకృష్ణ, షేక్ నాగుల మీరా, నకరికంటి అంజయ్య, కంచుపాటి రాంబాబు, డి శ్రీను, అస్సాం సాయిబు, ఏడుకొండలు, రుతమ్మ, పార్వతి, సక్కు, నాగేంద్రబాబు, రాజేష్, రంగా తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ.



**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**

నేరేడుచర్ల, నవంబర్ 19/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల శ్రీ కోదండ రామాయలంలో మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా, సాంప్రదాయ సిద్ధంగా సహస్ర దీపాలంకరణ పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆకాశదీపం వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఉత్సవ మూర్తులను పల్లకి సేవతో ఆలయ ఆవరణలోని మంటపంలోకి తీసుకొచ్చి వేద మంత్రోచ్చారణల మధ్య మహిళలచే వెయ్యి వత్తులు వెలిగించారు. తొలత కార్తీక మాస పూజలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయం కొలహాలంగా కనిపించింది. బాణసంచా కాల్చిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ మాధు, నాగ మాధవరావు, సభ్యులు యడవల్లి వెంకటరెడ్డి, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, గోళ్ల సుధాకర్, మురారిశెట్టి రమేష్, కొణతం చిన్న లచ్చిరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కట్టా లచ్చిరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, కందిబండ శ్రీను తదితరులు ఉన్నారు.



# కోదాడలో లాకప్ డెత్ గురైనరాజేష్ కుటుంభానికి రూ. 25లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి



వానేరేడుచర్ల, నవంబర్ 19/నిజం చెపుతాం న్యూస్ : చిలుకూరు ఎస్సై, కోదాడ సీఐ అత్యుత్సాహం వల్ల లాకఫ్ డెత్కు గురైన కర్ల రాజేష్ కుటుంభానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.25లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని చౌరస్తా వద్ద బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో నల్ల కండువాలతో మోకాళ్ళపై వినూత్నంగా రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి నేరం చెయ్యకపోయినా కేవలం అనుమానిత వ్యక్తిగా అరెస్టు చేసి వారం రోజుల పాట చిత్రహింసలు గురి చేశారని, ఆరోగ్యం బాగా లేకపోయినప్పటికి రిమాండ్కు తరలించారని అన్నారు. అక్కడి నుంచి ఆరోగ్యం చెడిపోయిందని వంకతో జిల్లా ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి హైదరాబాద్కు తరలించే క్రమంలో రాజేష్ మృతి చెందాడని, అందుక కారణమైన చిలుకూరు ఎస్సై, కోదాడ సీఐలను బాధ్యులుగా చేసి వారిని ఉద్యోగ విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలకరాజు శ్రీను, యడవల్లి చంద్రయ్య, తాడిమల్ల నరసింహ, తక్కెళ్ళ నాగార్జున, బొల్లం అశోక్, చిలకబాబు అజయ్ ఉన్నారు.

# జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ



నాగారం నవంబర్ 19.నిజం చెపుతాం... ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా, జిల్లా మహాసభలు డిసెంబర్ 4, 5 తారీకులలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్నాయి.కళ కళ కోసం కాదు ప్రజల కోసం కళ ప్రగతి కోసం అంటూ ప్రజానాట్యమండలి సాంస్కృతి కోద్యమాన్ని నిర్వహిస్తోంది.అందులో భాగంగానే ఈ మహాసభలు జరుగుతున్నాయని ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి బూరుగుల ప్రభాకర్ తెలిపారు. బుధవారం తాటిపాముల గ్రామంలో కారు పోతుల అంజన్న స్తూపం ముందు కరపత్రాన్ని విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు. గతంలో ప్రజానాట్యమండలి ఉమ్మడి రాష్ట్రంలో సాక్షరతా ఉద్యమం సారా నిషేధ ఉద్యమం నిరక్షరాస్యత నిర్మూలన ఉద్యమం మహిళ సాధికారత ఉద్యమాలు అట్లాగే నీటికాలుష్య నివారణ ఉద్యమాలు చేసిన ఘనత ప్రజా నాట్య మండలిదేని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కళాకారులను గ్రామీణ కళాకారులను వృత్తి కళాకారులను ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని కళాకారులకు చేయూతనియ్యాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. డిసెంబర్ 4, 5 తారీకులలో జరిగే మహాసభలకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని అట్టి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో కారుపోతుల అంజన్న సతీమణి పద్మ , పిఎన్ఎమ్ డివిజన్ నాయకులు మచ్చ నర్సయ్య, కందుకూరు రవి, కొమ్ము సోమయ్య ఎర్ర రవి బందెల అబ్రహం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం





## - ఆలయ కమిటీ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి సంధ్యా దంపతుల ఆధ్వర్యంలో

నేరేడుచర్ల, నవంబర్ 19/నిజం చెపుతాం న్యూస్:హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఉదయం 6 గంటల నుంచి కలశాలతో రామాలయం గుడి దగ్గర నుంచి ఊరేగింపుతో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి సంధ్యా దంపతులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గుడిలో అభిషేకాలు హోమం మహా పడిపూజ కార్యక్రమం అయ్యప్ప స్వామి గురు స్వాములు, చిన్న పల్లి శ్రీనివాస్,ఐలా శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్, అలిశెట్టి శ్రీనివాస్, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మన్నెం దుర్గారావు, యారవ సురేష్, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, మంగళగిరి కిషోర్, సాయి, కొణతం చిన్న వెంకటరెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఆది రెడ్డి నాగండ్ల శ్రీధర్, దొంతి రెడ్డి కర్ణాకర్ రెడ్డి, ఉప్పలఉప్పాల లక్ష్మారెడ్డి,, , ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, వీరారెడ్డి, అయ్యప్ప స్వాములు బోళ్ల సంతోష్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, చిలకరాజు దుర్గాప్రసాద్, రాము గౌడ్, సతీష్ సుఖేందర్ గౌడ్, సుధీర్ గౌడ్నా,గేష్ రవి,రాకేష్ జానీ,గోపి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, అరెకృష్ణ రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, వినోద్ వీరారెడ్డి ఇనపాల పిచ్చిరెడ్డి, పోలా విశ్వనాథం, కంది బండ శ్రీనివాస్ రాచకొండ నాగ మాధవ్, రాచకొండ శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ది డ్యామేజ్ కవర్ చేసుకునే పర్యటన

## - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడె గజేందర్

ఆదిలాబాద్ నవంబర్ 19,(నిజం చెపుతాం ):జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ఆదిలాబాద్ పర్యటనలో బీఆర్ఎస్ కు చేసిన డ్యామేజీని కవర్ చేసేందుకే ఆదిలాబాద్ లో కేటీఆర్ పర్యటన జరిగిందని బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ అన్నారు.బుధవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శ్రేణులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను వస్తున్నానని తెలిసి మార్కెట్ బంద్ పెట్టారని కేటీఆర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడారని విమర్శించారు. రాష్ట్ర జిన్నింగ్ యజమానుల పిలుపు మేరకు మార్కెట్ బంద్ అయ్యింది కాని కేటీఆర్ ఇక్కడికొచ్చి ఏదో ఉద్ధరిస్తారని మార్కెట్ బంద్ కాలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల శ్రేయస్సు గాలికొదిలేసిన మీరు ఇప్పుడు రైతుల సంక్షేమమంటూ మాట్లాడటం, వారిపై లేని ప్రేమను ఒలక బోయడం విడ్డూరంగా ఉందన్నారు.మీ హయాంలో ఖమ్మంలో మిర్చి రైతులు బోథ్ లో తెల్ల జొన్నల రైతులను ఇబ్బందులకు గురి చేయలేదా అని ప్రశ్నించారు. ఇదిగో రణమాఫీ అంటూ ఆశ చూపారే కాని ఇచ్చింది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 12వేల రూపాయల రైతు భరోసా ఇస్తుందని మీ హయాంలో బడా భూస్వాములకు మేలు చేసేలా గుట్టలకు పుట్టలకు ఇచ్చారన్నారు.తమ ప్రభుత్వం దాదాపు లక్ష కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన చూసి ఓర్చుకోలేక ఇక్కడికొచ్చి రైతులను రెచ్చగొట్టి పోదామనే ఆలోచన తప్ప మరోటి కాదన్నారు.మీ ప్రభుత్వ హయాంలో సబ్సిడీలు లేవని ,ఉన్నవి కాస్తా ఎత్తేసారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం, ప్రజల కోసం అనేక సబ్సిడీలు ఇస్తోందన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5లక్షలు ఇస్తుందన్నారు. రైతులను మోసం చేసిన చరిత్ర మీదైతే రైతు సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం తమదన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు కేటీఆర్ పలికిన ప్రగల్భాలకు అక్కడి ఓటర్లు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. త్వరలోజరగబోయే స్థానిక ఎన్నికలలోనూ సేమ్ సీన్ రిపీట్ అవుతుందని ధీమా వ్యక్తం చేసారు.ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని ఖబడ్దార్ అని హెచ్చరించారు.ఇక బీజేపీ ఏనాడు రైతుల గురించి ఆలోచించింది లేదన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చెందిన స్థానిక ఎంపీ ఎమ్మెల్యే లకు రైతు గోస పట్టదన్నారు. సీసీఐ తేమ నిబంధనలపై ఎందుకు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కరించడంలేదని ప్రశ్నించారు. విదేశాల నుండి పత్తి దిగుమతి చేసుకుంటున్న కేంద్రం స్థానిక రైతులకు అన్యాయం చేస్తోందన్నారు. అందుకే ఎకరాకు 10క్వింటాళ్ల కొనుగోలు నుండి 7 కి తగ్గిందన్నారు.మన పత్తి విదేశాలకు ఎగుమతి అయ్యేలా స్థానిక బీజేపీ ప్రజాప్రతినిధులు ప్రయత్నించాలే కాని వారికి అన్యాయం జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ లో గెలుస్తామని విర్రవీగిన పార్టీ కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేక పోయిందని అన్నారు. ప్రతిపక్షాలకు నిజంగా ప్రజలు, రైతులపై ప్రేముంటే అభివృద్ధికి సహకరించాలే కానీ అనవసరంగా విమర్శలు గుప్పించవద్దని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , గిమ్మ సంతోష్ రావు , లోక ప్రవీణ్ రెడ్డి , రంగినేని శాంతన్ రావు,బండారి సతీష్,యండి సద్దాం, జంగు బాపు రఫీఖ్, జాఫర్ అహ్మద్, దేరా కృష్ణా రెడ్డి, గజ్జెల అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# యోగ ఆయుష్‌నీ పెంచుతుంది

## యోగ ఇన్స్ట్రక్టర్ యోగితా

నేరడిగొండ/సోనాల 19(,నిజం న్యూస్, ప్రతినిధి) :ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత విద్యార్థులకి యోగ ప్రాముఖ్యత ,యోగ చేయడం వల్ల కలిగి ఉపయోగాలు వివరించి విద్యార్థులచే యోగ ఆసనాలు వేయించారు.ధ్యానం చేయడం వల్ల అంతర్లీనంగా దాగి ఉన్న నిగూడ శక్తులను బయటికి తీయొచ్చు అని,శారీరకంగా కూడా దృఢంగా ఉంటారు. అని అను నిత్యం యోగ సాధన చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు



షెహనాద్ బాను,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 19,(నిజం చెపుతాం న్యూస్) హైదరాబాద్‌లో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన సిద్దార్థ్ యువకుడు మరణించగా అదే ప్రమాదంలో గాయపడ్డ జన్నారం మండలం పోన్కల్ కు చెందిన ఆగుడు రోహిత్ ప్రస్తుతం హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారిని పరామర్శించి వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.





# రోడ్డు ప్రమాదంలో మరణించిన సిద్దార్థ్ కుటుంబాన్ని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 19,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామటెంకి శంకర్ కుమారుడు సిద్దార్థ్ హైదరాబాద్‌లో నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలిసిన వెంటనే ఉదయాన్నే ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.వైద్యులతో మాట్లాడి,మరణాంతరం నిర్వహించాల్సిన ప్రక్రియలు వేగవంతంగా పూర్తయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ హృదయవిదారక ఘటనతో కుటుంబసభ్యులు ఎదుర్కొంటున్న లోటు మాటల్లో వ్యక్తం చేయలేనిదని పేర్కొంటూ,భగవంతుడు వారి కుటుంబసభ్యులకు ఆత్మస్థైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.





# మండల బాలల పరిరక్షణ సమితి ఏర్పాటు

నేరడిగొండ / బజార్హత్నూర్ నవంబర్ 19(నిజం న్యూస్, రిపోర్టర్ ):బజార్హత్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ డిహెచ్ఈడబ్ల్యూ ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ సమితి ఏర్పాటు చేసి దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఎర్రోళ్ల సతీష్ మాట్లాడుతూ ఈ కమిటీలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కన్వీనర్ గా, తహసిల్దార్ సెక్రటరీగా ఉంటూ ఎంఈఓ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏపీఓ ఏపీఎం మండల సమైక్య ప్రెసిడెంట్ కిషోర్ బాలికలు గ్రామ పెద్దలు యువకులు పాత్రికేయులు సభ్యులుగా ఉంటారని తెలియజేశారు. వారు మాట్లాడుతూ, బాలల హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలని వారి హక్కులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే 1098 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ నెంబర్ కి కాల్ చేసిన వారి



వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు అభివృద్ధి చెందితేనే సమాజం దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్న హెల్త్ డిపార్ట్మెంట్ సూర్య ప్రకాష్, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడండి : ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి.



సోమాజిగూడ, నవంబర్ 19(నిజం చెప్తాం): ఇనామ్ దార్ గా తమకు తాత నుండి సంక్రమించిన భూమిని కొంతమంది అన్యాక్రాంతం చేస్తున్నారని, తమ భూములను కాపాడి తమకు న్యాయం చెయ్యాలని బాధితులు ప్రొద్దుటూరి ఉదయ్ శంకర్, వసంత కుమారి లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు అడ్వకేట్ పి. దామోదర్ రెడ్డి,జయప్రకాశ్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో మా తాత ప్రొద్దుటూరి వెంకటయ్యకు సర్వే నెంబర్లు 414,415,416,417 లలో యాభై ఎకరాల ఇరవై తొమ్మిది గుంటల వ్యవసాయ భూమి ఉందని,తమ తాత మరణానంతరం మా తండ్రి సంగయ్య, ఆయన సోదరుడు రాఘవులు స్వాధీనంలో భూమి ఉండేదన్నారు. ఐతే వారి ఇరువురి మధ్య వాటాల పంపకం విషయంలో వివాదం తలకెత్తగా కోర్టు లో కేసు వేశారని, అది ఇంకా పెండింగ్ లోనే ఉందన్నారు. ఇదే సమయంలో మా భూమిలో కాంట్రాక్టు కూలీ గా పని చేసిన ఒగ్గు రామస్వామి అనే వ్యక్తి కొంతమందితో కలిసి తప్పుడు పత్రాలను సృష్టించి రికార్డులను తారుమారు చేశారన్నారు. అసలు తమ భూమికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తి ఇనామ్ దార్ గా తమకు సంప్రాప్తించిన భూములను అన్యాక్రాంతం చెయ్యాలని చూస్తున్నాడని, కోర్టు లో అతను కేసు వేస్తే కోర్టు ఆ కేసు తిరస్కరించి మొట్టికాయలు వేసిందని తెలిపారు.ఇదే విషయమై అధికారులను సంప్రదించినా ఇప్పటి వరకు వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని అన్యాక్రాంతం చెయ్యాలని చూస్తున్న ఒగ్గు రామస్వామి, అతని మద్దత్తు దారుల నుండి తమ భూమిని రక్షించి తమకు న్యాయం చెయ్యాలని ఉదయ్ శంకర్, వసంత కుమారిలు తెలిపారు.

# చలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పణ**

షాద్ నగర్ నవంబర్ 19( నిజం చెపుతాం )బీతెలంగాణ కోసం ఓవైపు అక్షర పోరాటం చేశాం.. మరోవైపు ఉద్యమంలో పాలుపంచుకున్నాం.. తెలంగాణ వచ్చింది.. ప్రభుత్వాలు మారాయి.. కానీ జర్నలిస్టుల మా రాత మాత్రం మారలేదు.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జర్నలిస్టుల బతుకులు తెల్లారుతున్నాయి.. ఇంకా ఎంతకాలం వేడుక చూస్తారు.. అంటూ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ) ప్రభుత్వం పైనా, అధికారుల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు, విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. షాద్ నగర్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్ సైదులు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దీనివల్ల జర్నలిస్టు వృత్తి నుంచి తొలగించబడిన వ్యక్తులు కార్డులు ఉపయోగించుకుంటుండగా, కొత్త జర్నలిస్టులకు ఇప్పటివరకు కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు, డి పి ఆర్ ఓ తదితరులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉప ఎన్నికలు వస్తే హడావిడిగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు.. కానీ ఇన్నేళ్లుగా అక్రిడియేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు




నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా రంగంలో ఉంటూ నాయకులకు సేవ చేస్తూ జర్నలిస్టులు సాధించింది ఏమీలేదని అన్నారు. జర్నలిస్టులకు ఫ్లాట్లు ఇస్తామన్న ఆశలు కూడా నీరుగారిపోయాయని పేర్కొన్నారు. మనము సమాజంలో అందరి బాగోగులను పట్టించుకుంటాం.. కానీ మన బాగోగులు ఎవరూ పట్టించుకోరు.. ఇక్కడ కూడా మన సమస్యలు మనమే చెప్పుకోవాలి.. మనమే రాసుకోవాలి.. అంతే తప్ప మనకు ఎవరు మద్దతుగా రారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్.. కాంగ్రెస్ దొందు దొందే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విషయంలో గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లకు దగ్గర పడుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్య ల గురించి ప్రస్తావన లేదని అన్నారు. జర్నలిస్టుల విషయంలో రెండు ప్రభుత్వాలు దొందు దొందే అన్నట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. గతంలో జర్నలిస్టుల మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటిదాకా ఒక్కటి కూడా అమలులోకి రాలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచేసి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చూసేవాళ్ళు జర్నలిస్టుల గురించి గొప్పగా చెప్పుకుంటారని, కానీ వాస్తవంలోకి వస్తే పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా జర్నలిస్టుల పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టు రాజేశ్వరి, షాద్ నగర్ జర్నలిస్టులు లక్కకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, నరేష్, రాకేష్, మన్సూర్ అలీ ఖాన్, సలీం, కృష్ణ, వారణాసి జగన్, షకీల్, అశోక్, ఖాజా సోహెల్, శ్రీకాంత్, శ్రీనివాస్, భైరమోని మహేష్, అదేవిధంగా జిల్లాలోని ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్, చేవెళ్ల, షాద్ నగర్, తదితర నియోజకవర్గాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాల నిర్మూలన- మనందరి బాధ్యత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరుబీ నవంబర్ 19 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మణుగూరు లో జరిగిన ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ ఎం. సరిత, జెడ్ పి పి ఎస్ హెడ్మాస్టర్ నాగశ్రీ , పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా, ఎయిడ్ సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి మాట్లాడుతూ,బాల్యవివాహాలు లేని తెలంగాణ నిర్మాణం లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందంజలో నిలవాలి," అనిపిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతోముఖాభివృద్ధికి బాల్యవివాహాలు పెద్ద అడ్డంకి అవుతున్నాయని పేర్కొన్నారు.బాల్యవివాహాలు నిర్వహించే వారు, నిర్వహించేవారిని ప్రోత్సహించే వారు కూడా చట్టపరంగా శిక్షార్హులని హెచ్చరించారు.పిల్లల భద్రతకు సంబంధించిన ఏ సమస్య గానీ అత్యవసర పరిస్థితి గానీ గమనించిన వెంటనే 24 గంటలు పనిచేసే చైల్డ్ లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే జిల్లాలోని స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాలు ఈ ప్రచారోద్యమంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు.మహిళలు ముందుకు వస్తే సమాజంలో ఏ మార్పైనా సాధ్యం అని నాగుల జ్యోతి అన్నారు.బాల్యవివాహాల నిర్మూలనపై జరిగిన ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి స్పందనను కలిగించింది.




# కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో ప్రత్యేక పూజలు.

**-దేవాలయాన్ని సందర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, నవంబర్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – కార్తీకమాసం చివరి రోజును పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప శ్రీ షిర్డీ సాయిబాబా వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానికవాసులతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి, ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర నెలలో చేసే పూజలు ప్రతి ఇంటికి శాంతి, అభివృద్ధి, సౌభాగ్యాలను తీసుకువస్తాయని పేర్కొన్నారు. కార్పొరేటర్ సొంత ఖర్చులతో నిర్మిస్తున్న దేవాలయాన్ని.. అభివృద్ధి సంబంధిత అంశాలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ మిగిలిన అభివృద్ధి పనులపై ఆలయాన్ని సందర్శించానని తెలిపారు. వీటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా మిగిలిన పనులను ప్రారంభిస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, హరీ, ప్రవీణ్, వెంకటేష్, నాగరాజు, రమా, నాగేందర్, ఎల్లేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుధారాణి, కుమారి, రోజరాణి, దేవి, రాంబాబు, మోహన్ రావు, భద్ర స్థానికవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఆస్ట్రేలియాలో భారత సంతతి గర్భిణి మృతి.. వాకింగ్ చేస్తుండగా ఢీ కొట్టిన కారు

**- తీవ్ర గాయాలపాలైన బాధితురాలిని ఆసుపత్రిలో చేర్చిన ఎమర్జెన్సీ సిబ్బంది**

**- చికిత్స పొందుతూ తల్లి, కడుపులోని బిడ్డ మరణించారని వైద్యుల వెల్లడి**

**- బీఎండబ్ల్యూ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటున్న పోలీసులు**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. అదుపుతప్పిన ఓ కారు ఢీ కొట్టడంతో భారత సంతతికి చెందిన 8 నెలల గర్భిణి మరణించింది. భర్తతో కలిసి వాకింగ్ చేస్తున్న సమయంలో కారు ఢీ కొట్టడంతో ఈ ఘోరం జరిగింది. వివరాల్లోకి వెళితే.. భారత సంతతికి చెందిన సమన్విత ధరేశ్వర్ సిడ్నీలోని ఓ ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో సిస్టమ్ అనలిస్ట్ గా పనిచేస్తున్నారు. భర్త, మూడేళ్ల బాబుతో పాటు సిడ్నీలో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఆమె 8 నెలల గర్భవతి. ఈ క్రమంలోనే కిందటి వారం భర్త, కొడుకుతో కలిసి సమన్విత వాకింగ్ కు వెళ్లారు. ఆ సమయంలో ఓ బీఎండబ్ల్యూ కారు అతివేగంగా దూసుకొచ్చింది.అదుపుతప్పి పార్కింగ్ లాట్ లోని మరో కారును ఢీ కొట్టింది. దీంతో ఆ కారు కదిలి ముందున్న సమన్వితను బలంగా తాకింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సమన్వితను వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆమె మరణించింది. సమన్వితను కానీ ఆమె కడుపులో పెరుగుతున్న బిడ్డను కానీ కాపాడలేకపోయామని వైద్యులు తెలిపారు. కాగా, ఈ ప్రమాదానికి కారణమైన బీఎండబ్ల్యూ డ్రైవర్ ను ఆరన్ పాపజోగ్లు (19) గా పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. నిర్లక్ష్యంగా కారు నడిపి ఓ మహిళతో పాటు ఆమె కడుపులోని బిడ్డ మృతికి కారణమయ్యాడనే ఆరోపణలతో కేసు నమోదు చేశారు. ఆస్ట్రేలియాలో గర్భంలో ఉన్న బిడ్డ మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించేందుకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. నిందితులకు అదనంగా మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

# ఇందిరా గాంధీ సేవలు చిరాస్మరణీయం

**జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్**

కేశంపేట నవంబర్ 19 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు తిరస్మరణీయమనిజిల్లా మహిళ అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ అన్నారు.బుధవారంమండల కేంద్రంలో మహిళా అధ్యక్షురాలు గుండె రాణి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేష్ తో పాటు జ్యోతి బీమ్ భారతి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేశ ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.సామాజిక, రాజకీయ సాంస్కృతిక,ఆర్థిక రంగాలలో రాణించిన ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్, భాస్కర్ గౌడ్, తాలూకా మహిళా అధ్యక్షురాలు పిట్టల రజిత, అనసూయమ్మ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, నర్సింలు,కోడూరి రాములు,తుమ్మల గోపాల్, గ్యార సురేష్, ప్రకాష్ గౌడ్, రావుల పెంటయ్య, ఎండి,ఆమేర్,నాగిళ్ల భాస్కర్, కోడూరి నరసింహ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# రాములమ్మ మృతదేహానికి నివాళి

**- మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి...**

మాడ్గుల నవంబర్ 19 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికురాలు పడాల రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి,మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి 3వేల రూపాయలు, ప్రభుత్వ పరంగా ఆమె అంత్యక్రియలకు వచ్చే 10 వేల రూపాయలను గ్రామ కార్యదర్శి నవీన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్ రెడ్డి, కృష్ణయ్య, యాదయ్య



గ్రామపంచాయతీ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల నిర్మూలన, బాలికల అక్రమ రవాణా, షీ టీమ్స్ సేవల పై అవగాహన సదస్సు

కేశంపేట నవంబర్ 19 (నిజం చెపుతాం) కేశంపేట మండలంలోని కొత్తపేట ఉన్నత పాఠశాలలో అంగన్వాడి సూపర్వైజర్ శమంతక మణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బాలికలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, పరిచిత లేదా అపరిచిత వ్యక్తుల వలన ఏదైనా అసభ్యకరమైన పరిస్థితి ఎదురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ కి కంప్లైంట్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్ , షీ టీమ్స్ సురేష్, శేఖర్, గోపాలకృష్ణ, శ్రీకాంత్, సంధ్య, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

